https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 226 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 13

ఆంధ్రప్రదేశ్ | Published from Andhra Pradesh & Telangana | గురువారం, ఏప్రిల్ 23, 2026

## అన్ని మతాచారాలను ఒకే గాటన కట్టలేం

వాస్తవ పరిస్థితులు, ఆచారాల నేపథ్యం కూడా ముఖ్యం

శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశం కేసు విచారణ

సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



02

## రూ.5,400 కోట్ల పెట్టుబడులతో
# రెన్యూ ఎనర్జీ గ్లోబల్

**అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఎనర్జీ ప్లాంట్**

**నేడు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతి, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ): ఆంధ్రప్రదేశ్‌లోని రెన్యూవబుల్ రంగంలో భారీ పెట్టుబడులతో ఎనర్జీ ప్లాంట్ స్థాపించేందుకు ప్రముఖ రెన్యూ ఎనర్జ్ గ్లోబల్ సంస్థ ముందుకొచ్చింది. క్లీన్ ఎనర్జీ రంగంలోని ప్రధాన సంస్థల్లో ఒకటిగా ఉన్న రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఇప్పటికే దేశంలో 19.2 గిగావాట్ల సామర్థ్యంతో వివిధ ప్రాంతాల్లో క్లీన్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రముఖ స్థానంలో ఉంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ 6 గిగా వాట్లకు పైగా ఉత్పత్తి సామర్థ్యంతో క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. దీంట్లో భాగంగా ఆ ప్లాంట్‌కు భూమి పూజ గురువారం జరగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమి పూజ చేయనున్నారు. మొత్తంగా రూ.5,400 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేయబోయే సంస్థకు భూమి పూజ చేపట్టడంతో అనకాపల్లి జిల్లా అభివృద్ధికి కీలక అడుగులు పడనున్నాయి. డీకార్బనైజేషన్ రంగంలో ముందంజలో ఉన్న ఈ సంస్థ.. సుమారు రూ.4,200 కోట్ల పెట్టుబడితో 6 గిగావాట్ల సామర్థ్యం గల సోలార్ ఇంగాట్?వేఫర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. దీంతో పాటు మరో రూ.1,200 కోట్ల వ్యయంతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్ట్‌ను నిర్మించనుంది. ఈ రెండు ప్రాజెక్టులు వచ్చే రెండేళ్లలో పూర్తి కానున్నాయి. రెన్యూ సంస్థ నిర్మించే సోలార్ ఇంగాట్?వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 2,100 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. దీంతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించనున్నాయి. రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీని భారీ ఎత్తున ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళ్తున్నారు. ఇంధన రంగం బలోపేతమైతే పారిశ్రామిక, వ్యవసాయ, సేవా రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఏపీని రెన్యువబుల్ ఎనర్జీకి కేంద్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారు. గతేడాది నవంబర్‌లో విశాఖపట్నంలో జరిగిన సీఐఐ పార్టనర్ సమ్మిట్‌కు హాజరైన రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాష్ట్రంలో దశలవారీగా రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. దీంట్లో భాగంగా అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఎనర్జీ ఎ÷-లాంట్ ఏర్పాటుకు పనులను ప్రారంభించనుండగా త్వరలోనే సుమారుగా రూ.22,000 కోట్లతో దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రిన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులలో ఒకదాన్ని అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ పక్రియ చేపట్టనుంది. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడే 2015లో కళ్యాణదుర్గం లో విండ్ ప్రాజెక్ట్‌తో రాష్ట్రంలోకి రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ అడుగుపెట్టింది. 717 మెగావాట్ల విండ్, 60 మెగావాట్ల సోలార్ ఎనర్జీ సామర్థ్యంతో ఏపీలోని రెన్యూ ఎనర్జీ గ్లోబల్ ప్లాంట్లు ఇప్పటికే పని చేస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉత్తరాంధ్రకు పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే ఆర్సెలార్ మిట్టల్, కాగ్నిజెంట్‌కు వంటి ప్రముఖ సంస్థలకు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు మిగతా 2లో..

## తమిళనాడులో నేడు ఒకే విడతలో పోలింగ్

**234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు**

**పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం**

**బెంగాల్లో 152 స్థానాలకు తొలి విడత పోలింగ్ ఏర్పాట్లు**




**న్యూఢిల్లీ, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అలాగే బెంగాల్లో తొలిదశ పోలింగ్ జరుగనుంది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది సరంజామాతో తమకు అప్పగించిన కేంద్రాలకు చేరుకున్నారు. తమిళనాట మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరగనుంది. అధికారిక గణాంకాల ప్రకారం 5.73 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 4,023 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని తేల్చుకోనున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ జరుగుతుండటంతో.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన మిగతా 2లో..

## ఈడీ విచారణలో జోక్యం చేసుకోవడమేంటి?

**మమతా బెనర్జీ తీరుపై సుప్రీం ఆగ్రహం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీరుపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మనీలాండరింగ్ వ్యవహారంలో రాజకీయ కన్‌స్టలెన్సీ సంస్థ 'ఐప్యాక్'పై జరుగుతున్న ఈడీ విచారణలో ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులు నేరుగా కలగజేసుకోవడం సరికాదని, ఆమె చర్యలు ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేలా ఉన్నాయని వ్యాఖ్యానించింది. బెంగాల్‌లో చోటుచేసుకున్న బొగ్గు కుంభకోణానికి సంబంధించిన నమోదైన మనీలాండరింగ్ కేసుపై ఈడీ గత కొన్నాళ్లుగా దర్యాప్తు చేస్తోంది. అయితే మిగతా 2లో..

## కాల్పుల విరమణ పొడిగించిన ట్రంప్

**స్పష్టమైన ప్రతిపాదనతో రావాలని ఇరాన్‌కు సూచన**

**ట్రూత్ సోషల్ మీడియాలో వెల్లడించిన అధ్యక్షుడు**



**వాషింగ్టన్, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** ఇరాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరుదేశాల మధ్య గతంలో కుదిరిన కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్ నాయకత్వం ఒక సమగ్ర ప్రతిపాదనను సమర్పించే వరకు ఈ కాల్పుల విరమణ కొనసాగుతుందని తెలిపారు. అమెరికా, ఇరాన్ మధ్య ఈ నెల 8వ తేదీన కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. రెండు వారాల ఈ సీజ్ ఫైర్ మరో కొద్ది గంటల్లో ముగియనుందనగా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, పాకిస్థాన్ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకే కాల్పుల విరమణ మిగతా 2లో..

## నాదెండ్ల మృతికి సీఎం, డిప్యూటీ సీఎం సంతాపం

**మనోహర్‌కు ఫోన్ చేసి పరామర్శించిన బాబు**



**అమరావతి, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. నాదెండ్ల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భవవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. భాస్కరరావు తనయుడు, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు.. భాస్కరరావు కుటుంబసభ్యులకు మిగతా 2లో..

## సింగపూర్‌తో రెండోరోజు మంత్రుల పర్యటన

**సింగపూర్ అభివృద్ధి ప్రణాళికపై అధ్యయనం**



**అమరావతి, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం సింగపూర్‌లో రెండో రోజు పర్యటన ముగిసింది. ఈ పర్యటనలో మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, కింజరాపు అచ్చెన్నాయుడు మిగతా 2లో..

## పిఠాపురం ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్

**మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యవహారంపై అసహనం**

**వర్మతో మాట్లాడాలని పల్లాకు బాబు ఆదేశం**





**అమరావతి, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** పిఠాపురంలో జరిగిన ప్రొటోకాల్ అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యవహారంపై ఘాటుగా స్పందించారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, పార్టీ నేతలు ఐక్యంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై మిగతా 2లో..




## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు

**వివరణ కోరిన కేంద్ర ఎన్నికల సంఘం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'టెర్రరిస్టు' అంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన మిగతా 2లో..

## కులాల మధ్య చిచ్చుతో రాజకీయ పబ్బం

**వైసీపీ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**



**రాజమండ్రి, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలో కులాల మధ్య విభేదాలు సృష్టించి.. రాజకీయ పబ్బం గడుపుకోవాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. 'కులాల మధ్య చిచ్చు పెడుతుంటే మేము చూస్తూ ఊరుకోం.. రాజకీయంగా పతనం కావడంతోనే జగన్ ఇలాంటి అరాచకాలకు తెరలేపారు' అని ఆయన విమర్శించారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్రంగా ఖండించారు. కాపు సామాజిక వర్గాన్ని కించపరిచే ఉద్దేశం తనకు మిగతా 2లో..



## రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత


**దాదాపు వేయికోట్ల విలువుంటుందని ఈసీ వెల్లడి**

న్యూఢిల్లీ, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ): ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ధనం, మద్యం, ఉచితాలతో ఓటర్లను ప్రలోభపెడుతుండటం సర్వసాధారణంగా మారింది. ఇలాంటి ప్రలోభాలపై ఈసీ డేగకన్ను వేస్తుంటుంది. తాజాగా తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉద్దేశించిన రూ.1,000 కోట్లకు పైగా విలువచేసే నగదు, మద్యం, డ్రగ్స్, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పశ్చిమబెంగాల్‌లో రూ.472.89 కోట్లు, తమిళనాడులో రూ.599 కోట్లు విలువచేసే నగదు, మద్యం, ఆభరణాలు, డ్రగ్స్, ఉచితాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ వెల్లడించింది. ఇందులో రూ.127.67 కోట్ల నగదు, రూ.106.3 కోట్ల విలువైన మద్యం మిగతా 2లో..

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక



# తమిళనాడులో నేడు ఒకే విడతలో పోలింగ్




(మొదటిపేజీ తరువాయి)
భద్రత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. మొత్తం 1.40 లక్షల మంది పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ఇప్పటికే తరలించారు. సమస్యాత్మక, అత్యంత సమాస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు భద్రత కల్పించారు. మరోసారి అధికారంలోకి రావాలని డీఎంకే నేతృత్వంలోని లౌకికవాద ప్రగతిశీల కూటమి (ఎస్‌పీఏ), ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రతిపక్ష ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ముమ్మర ప్రయత్నాలు చేశాయి. ఓటర్లను ఆకట్టుకునేలా పథకాలు ప్రకటించాయి. కొత్తగా సినీనటుడు విజయ్ టివికె పార్టీ కూడా అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. దక్షిణాసియాలోనే తమిళనాడు రాష్ట్రాన్ని ఓ ఆదర్శ రాష్ట్రంగా తీర్చుదిద్దుతానని ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ హామీ ఇవ్వగా.. తొలిసారి ఓటు వేస్తున్న ఓటర్లు ఓ తప్పుడు వ్యక్తిని ఎంచుకోవద్దని ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి విజ్ఞప్తి చేశారు. తాజా ఎన్నికల్లో ప్రముఖ సినీనటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ ఎలాంటి పొత్తులు లేకుండా బరిలో నిలిచింది. అన్ని స్థానాల నుంచీ అభ్యర్థులను నిలబెట్టిన ఈ పార్టీ.. తాజా ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఆ పార్టీ అధినేత విజయ్ పెరంబూర్, తిరుచురాపల్లి తూర్పు నియోజకవర్గాల నుంచి పోటీలో నిలిచారు. పశ్చిమబెంగాల్‌లో తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు గానూ తొలి విడతగా.. 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. అత్యంత సమస్యాత్మకమైన 8వేల పోలింగ్ కేంద్రాలను గుర్తించి.. ప్రత్యేకమైన భద్రత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల పరిధిలో కేంద్ర బలగాలను మోహరించారు. అధికారిక సమాచారం ప్రకారం.. తొలి విడతలో సుమారు 3.60 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.84 కోట్లు మంది పురుషులు, 1.75 కోట్లు మంది మహిళలు, 465 మంది ఇతరులు ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఆ సమయానికి క్యూ లైన్లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అనుమతించనున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కారణంగా రాష్ట్రంలో ఓట్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 6.77 కోట్లకు తగ్గింది. 2021 నాటి పరిస్థితులకు భిన్నంగా ఈసారి తృణమూల్, భాజపాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. విజయంపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేసినప్పటికీ.. విజయం నల్లేరు మీద నడకలా కనిపించడం లేదు.

## సింగపూర్‌తో రెండోరోజు మంత్రుల పర్యటన


(మొదటిపేజీ తరువాయి)
సత్యకుమార్ ఉన్నారు. బుధవారం ఉదయం సింగపూర్ హోంమంత్రి షణ్ముగంతో మంత్రులు సమావేశం అయ్యారు. నేషన్ ఫస్ట్ గవర్నెన్స్, రాజకీయ జవాబుదారీ తనంపై శిక్షణ కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. సమర్థవంతమైన నాయకత్వం అందించడం, ప్రభుత్వ యంత్రాంగం అంతా కలిసి సమన్వయంతో పనిచేసే విధానం వంటి అంశాలపై మంత్రులు చర్చించారు. మధ్యాహ్నం సింగపూర్ సిటీ గ్యాలరీని మంత్రులు సందర్శించారు. గడిచిన 50 ఏళ్లలో సింగపూర్ అభివృద్ధి చెందిన విధానం, భవిష్యత్తు ప్రణాళికలతో ఉన్న గ్యాలరీని సందర్శించారు.సింగపూర్ కో ఆపరేషన్ ఎంటర్ ప్రైజ్ ఆధ్వర్యంలో గవర్నెన్స్ ఎక్స్‌లెన్స్ ప్రోగ్రాంపై శిక్షణ పొందారు. సింగపూర్ ప్రధాని స్ట్రాటజీ గ్రూప్‌లో భాగంగా ఉన్న సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ ఫ్యూచర్స్ సంస్థను మంత్రులు సందర్శించారు. నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ సిటీస్‌ను సందర్శించారు. సింగపూర్‌లో ఆధునిక నగరాల అభివృద్ధి, భవిష్యత్తు సవాళ్లపై సింగపూర్ సిటీస్ పనిచేస్తోంది. దీర్ఘకాలిక పట్టణ ప్రణాళిక, భూ వినియోగ పాలన, ప్రభుత్వ శాఖలు – సంస్థల మధ్య సమన్వయం వంటి అంశాలపై సింగపూర్ ప్రతినిధులు వివరించారు

## రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్



(మొదటిపేజీ తరువాయి)
ప్రారంభమయ్యాయి. టీసీఎస్ ఇప్పటికే కార్యకలాపాలను ప్రారంభించింది. ఈ నెలలో అతిపెద్ద అంతర్జాతీయ పెట్టుబడి గూగుల్ సంస్థకు శంకుస్థాపన చేయనున్నారు. సాఫ్ట్ వేర్, ఎనర్జీ, స్టీల్, మెడ్ టెక్, ఫార్మా వంటి రంగాల్లో ఉత్తరాంధ్ర ప్రాంతం భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తోంది. అలాగే భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో అందుబాటులోకి రానుంది. మరోవైపు పర్యాటకంగా? ఆధ్యాత్మికంగా కూడా ఉత్తరాంధ్రలో అభివృద్ధి పెద్ద ఎత్తున చోటు చేసుకుంటోంది. ఉదయం 09.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతి నుంచి జెడ్.చింతువకు బయలుదేరి వెళతారు. 11.10 గంటలకు రెన్యూ గ్లోబల్ ఎనర్జీ సంస్థ శంకుస్థాపనలో కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమాన్ని ముగించుకుని మధ్యాహ్నం 02.35 గంటలకు అమరావతి చేరుకుంటారు.

## నాదెండ్ల మృతికి సీఎం, డిప్యూటీ సీఎం సంతాపం



(మొదటిపేజీ తరువాయి)
సీఎం, మంత్రి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నాదెండ్ల భాస్కర రావు మృతిపై సంతాపం తెలిపారు. 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు తుది శ్వాస విడిచారని తెలిసి చింతిస్తున్నా. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ ఆవేదన చెందారు. నాదెండ్ల భాస్కరరావు 70వ దశకం నుంచి ప్రజా జీవితంలో ఉన్నారన్నారు. న్యాయవాదిగా, రాజకీయవేత్తగా ఆయనకున్న పరిజ్ఞానం ఎంతో విలువైనదని చెప్పుకొచ్చారు. విజయవాడ ఈస్ట్, వేమూరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా, ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచి సేవలందించారని గుర్తుచేశారు. 'నాదెండ్ల భాస్కర రావు కుమారుడు, నా సహచర మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్.. పితృ వియోగం బాధ నుంచి త్వరగా కోలుకోవాలి' అని కాంక్షించారు. మనోహర్‌కు, ఇతర కుటుంబ సభ్యులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పిఠాపురం ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్




(మొదటిపేజీ తరువాయి)
తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో సీఎం మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. టీడీపీ నేతలు ప్రొటోకాల్ పేరుతో, ఫ్లెక్సీల్లో ఫొటోల ప్రాధాన్యం కోసం ఘర్షణ పడటం సరికాదని సీఎం వ్యాఖ్యానించారు. పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పాడా సమావేశం సందర్భంగా జరిగిన ఈ వివాదంలో మాజీ ఎమ్మెల్యే వర్మ వ్యవహరించిన తీరు సరికాదని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పార్టీ నాయకులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన అవసరం ఉందని, ఇలాంటి సంఘటనలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు టీడీపీ నేతలకు కొన్ని కీలక సూచనలు చేశారు. ఏదైనా సమస్య ఉంటే పార్టీ పెద్దలకు లేదా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా గొడవలు పడటం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఇలాంటి ఘటనలు కేడర్‌కు తప్పుడు సంకేతాలు పంపుతాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హుకుం జారీ చేశారు. ఈ వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే వర్మకు తగిన సూచనలు ఇవ్వాలని పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు. పార్టీ అంతర్గత క్రమశిక్షణను కాపాడాలని, నేతలు వ్యక్తిగత ప్రాధాన్యం కోసం పోటీ పడకూడదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీలో ఐక్యత, క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని.. వ్యక్తిగత ఘర్షణలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని సీఎం హెచ్చరించారు.

## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు




(మొదటిపేజీ తరువాయి)
వ్యాఖ్యలను ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణించింది. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసు పంపింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ఉన్నందున ఆయనపై చర్య తీసుకోవాలని, బహిరంగంగా క్షమాపణ చెప్పాల్సిందిగా ఆదేశించాలని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈసీకి బుధవారం ఉదయం ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఖర్గే వివరణ కోరుతూ ఎన్నికల కమిషన్ నోటీసు ఇచ్చింది. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని బీజేపీ ప్రతినిధుల బృందంలోని నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడంతో పాటు భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 175 కింద నేరమవుతుందని, పరువునష్టం కేసు వేసేందుకు అవసరమైన ప్రాథమిక సాక్ష్యంగా ఆయన వ్యాఖ్యలు నిలుస్తాయని ఈసీ దృష్టికి తెచ్చారు. అన్నాడీఎంకే, బీజేపీ పొత్తుపై ఖర్గే తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ, ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందని ప్రశ్నించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని విమర్శించారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించడంతో ఆయన తిరిగి వివరణ ఇచ్చారు. మోదీని తాను ఎప్పుడూ ఉగ్రవాది అని అనలేదని, ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఈసీఐని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కలిసినట్టు చెప్పారు. ఎంతో బాధ, ఆగ్రహంతో తాము ఇక్కడకు వచ్చామన్నారు. ప్రధానమంత్రి మోదీని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అవమానించిన తీరే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. దీనికి ముందు, ఖర్గే వ్యాఖ్యల వివాదంపై ఎన్నికల కమిషన్‌కు బీజేపీ ఒక లేఖ రాసింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం కిందకు వస్తుందని పేర్కొంది.

## కులాల మధ్య చిచ్చుతో రాజకీయ పబ్బం



(మొదటిపేజీ తరువాయి)
లేదని, తన వ్యాఖ్యలను బ్లూ మీడియా ఉద్దేశపూర్వకంగా వక్రీకరించిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే సాక్షి పత్రికై బొమ్మూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ.. 'రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పనిచేస్తున్నాం. అంబటి అయినా గింబటి అయినా ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు. నా వ్యాఖ్యలను సాక్షి పత్రిక వక్రీకరించింది. జగన్ ఒక 'సూసైడ్ స్క్వాడ్'ను తయారు చేశారు. విచ్ఛిన్న శక్తులకు తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా మారింది. దేవాలయాలు, వ్యక్తుల పైనా దాడులు చేయిస్తున్నారు. జక్కంపూడి రాజా లాంటి వాళ్ళను పిచ్చి ఆసుపత్రిలో చేర్చాలి. మాజీ ఎంపీ మార్గాని భరత్ రాజమండ్రి కంబాల చెరువు, దేవిచౌక్ ప్రాంతాలను అభివృద్ధి పేరుతో కంపుకొట్టించారు. కుర్రాళ్లు వాస్తవాలు తెలుసుకొని రాష్ట్ర భవిష్యత్తు గురించి మాట్లాడితే బాగుంటుంది. కూటమి ప్రభుత్వం సమన్వయంతో పని చేస్తోంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకే ఆలోచనా విధానంతో ముందుకు వెళ్తున్నారు. సిగ్గులేకుండా ఇసుక గురించి మాట్లాడుతున్న వైసీపీ నేతలకు దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసురుతున్నా.' అని అన్నారు.

## అన్ని మతాచారాలను ఒకే గాటన కట్టలేం

**వాస్తవ పరిస్థితులు, ఆచారాల నేపథ్యం కూడా ముఖ్యం**

**శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశం కేసు విచారణ**

**సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ): మత స్వేచ్ఛ, సామాజిక సంస్కరణల మధ్య సమతుల్యత అనేది ఆయా కేసుల వాస్తవ పరిస్థితులు, ఆచారాల నేపథ్యంపైనే ఆధారపడి ఉంటుందని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ విచారణ కేవలం శబరిమలకే పరిమితం కాకుండా, మసీదుల్లోకి మహిళల ప్రవేశం, పార్శీ మహిళల హక్కుల వంటి ఇతర మతపరమైన అంశాలను కూడా స్పృశిస్తోంది. ఒక మతానికి చెందిన ఆచారం లేదా నిబంధనను ప్రాతిపదికగా తీసుకుని, అదే సూత్రాన్ని అన్ని మతాల ఆచారాలకు వర్తింపజేయడం సాధ్యం కాదని ధర్మాసనం పేర్కొంది. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశం, మతపరమైన ఆచారాల్లో ప్రభుత్వ జోక్యంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు.. మత స్వేచ్ఛ, రాజ్యాంగ పరమైన హక్కుల మధ్య ఉన్న సున్నితమైన సంబంధాన్ని స్పష్టం చేస్తున్నాయి. మతపరమైన ఆచారాల్లో ప్రభుత్వం ఎంతవరకు జోక్యం చేసుకోవచ్చనే అంశంపై ముందస్తుగా ఎలాంటి ఉమ్మడి లేదా సార్వత్రిక నిబంధనలను విధించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తొమ్మిదిమంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కీలక అంశాలపై స్పష్టతనిచ్చింది. ఆర్టికల్ 25 ప్రకారం పౌరులకు ఉన్న మత స్వేచ్ఛను గౌరవిస్తూనే, అవసరమైన చోట సామాజిక సంస్కరణల కోసం ప్రభుత్వం జోక్యం ఏ మేరకు ఉండాలనేది న్యాయస్థానం నిశితంగా పరిశీలిస్తోంది. ప్రభుత్వ జోక్యంపై ముందస్తుగా గైడ్‌లైన్స్ జారీ చేయడం వల్ల భవిష్యత్తులో వచ్చే వివిధ కేసుల విచారణకు ఆటంకం కలిగే ప్రమాదం ఉందని ధర్మాసనం భావించింది. మతపరమైన హక్కులు 'రాజ్యాంగ నైతికత'కు లోబడి ఉండాలా లేదా అనే కీలక ప్రశ్నపై ఈ విచారణ కొనసాగుతోంది. ఏడో రోజు విచారణ ద్వారా సుప్రీంకోర్టు మతపరమైన విషయాల్లో న్యాయవ్యవస్థ, ప్రభుత్వ పరిధులను అత్యంత జాగ్రత్తగా విశ్లేషిస్తోంది. శబరిమల తీర్పును పున:సమీక్షించే క్రమంలో వెలువడే ఈ నిర్ణయాలు భారతదేశంలోని అన్ని మతాల ఆచార వ్యవహారాలపై సుదూర ప్రభావం చూపే అవకాశం ఉంది. తొమ్మిది మంది సభ్యుల ధర్మాసనం తీసుకునే నిర్ణయం మతపరమైన హక్కుల విషయంలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుంది.

## ఈడీ విచారణలో జోక్యం చేసుకోవడమేంటి?



(మొదటిపేజీ తరువాయి)
ముఖ్యమంత్రి మమతాబెనర్జీతోపాటు ప్రభుత్వ అధికారులు దర్యాప్తులో జోక్యం చేసుకుంటున్నారంటూ ఈడీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తించే పరిస్థితి తలెత్తుతుందని రాజ్యాంగనిర్మాత అంబేద్కర్ ఎప్పుడూ ఊహించి ఉండరని వ్యాఖ్యానించింది. ఇది రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య వివాదం కాదు. ఓ ముఖ్యమంత్రి నేరుగా విచారణలో జోక్యం చేసుకోవడం సమర్థనీయం కాదు. ఈ అంశాన్ని కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వివాదంగా తయారు చేయొద్దు. మీ చర్యలు ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని మమతాబెనర్జీని ఉద్దేశించి సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఐప్యాక్ సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ ప్రతీక్‌జైన్ ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తన అధికారులతో కలిసి అక్కడకు ప్రవేశించినట్లు కోర్టుకు వెల్లడించారు. 2021 నుంచి టీఎంసీ పార్టీకి ఐప్యాక్ సేవలందిస్తోన్న సంగతి తెలిసిందే.

## కాల్పుల విరమణ పొడిగించిన ట్రంప్

(మొదటిపేజీ తరువాయి)
ఒప్పందాన్ని పొడిగించినట్లుగా ట్రంప్ తెలిపారు. ముఖ్యంగా పాక్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ల అభ్యర్థన మేరకు సైనిక చర్యను వాయిదా వేసి, దౌత్య చర్చలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లుగా పేర్కొన్నారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ ఖాతా ద్వారా వివరాలను వెల్లడించారు.

అయితే, సీజ్ ఫైర్ కొనసాగుతున్న సమయంలోనే ఇరాన్‌పై సముద్ర దిగ్బంధనాన్ని కొనసాగించాలని సైన్యానికి ఆదేశాలు ఇచ్చినట్లుగా ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు తీవ్రంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో వారు ఏకీకృత ప్రతిపాదనతో రావడానికి సమయం అవసరం. అందుకే ఈ దాడిని నిలిపివేసి, సీజ్‌÷ర్ పొడిగించాం అని తెలిపారు. బ్లాకేడ్ కొనసాగించాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై ఇరాన్ మండిపడింది. ఇది కాల్పుల విరమణకు వ్యతిరేకమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అర్ఘాచీ విమర్శించారు. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడమంటే యుద్ధ చర్యే అని సమానమని అన్నారు. తమ ప్రయోజనాలను రక్షించుకోవడం ఇరాన్‌కు తెలుసని స్పష్టం చేశారు. ఇక పాక్‌లో జరగాల్సిన చర్చలకు హాజరుకాకూడదని ఇరాన్ నిర్ణయించుకున్నట్లుగా టస్నీమ్ వార్త సంస్థ వెల్లడించింది. అమెరికా అతిగా డిమాండ్లు చేస్తుందని.. అవి ఒప్పందానికి అడ్డుగా మారుతున్నాయి కాబట్టి చర్చల్లో పాల్గొనడం వ్యర్థమని అభిప్రాయపడుతున్నట్లుగా పేర్కొంది. ఇదిలావుంటే ఇరాన్‌తో ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా ఒక హెచ్చరిక జారీ చేసింది. ఈ కాల్పుల విరమణ అనేది 'అపరిమిత కాలం' కోసం కాదని, ఇరాన్ తన బాధ్యతలను నెరవేర్చడానికి ఒక నిర్దిష్ట సమయం మాత్రమే కేటాయించామని అమెరికా ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. ఈ అంశం గురించి సదరు అధికారి 'యాక్సియోస్' పత్రికతో మాట్లాడుతూ, ఇరాన్ నిబంధనలను పాటించకపోతే ప్రస్తుతం ఉన్న కాల్పుల విరమణను ఎప్పుడైనా రద్దు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉద్రిక్తతలను తగ్గించడానికి ఇరాన్‌కు ఒక అవకాశం ఇచ్చామని, అయితే దీనిని ఆ దేశం బలహీనతగా భావించకూడదన్నారు. అణ్వాయుధ కార్యక్రమాలు, ప్రాంతీయ ఉగ్రవాద సంస్థలకు మద్దతు లేదా ఇతర దౌత్యపరమైన అంశాలపై ఇరాన్ నుంచి ఆశించిన మార్పులు రాకపోతే తదుపరి చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. పశ్చిమాసియాలో నెలకొన్న అస్థిరతను అరికట్టడానికి అంతర్జాతీయ సమాజం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయితే, ఇరాన్ తన ప్రాక్సీ గ్రూపుల ద్వారా లేదా నేరుగా వివాదాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదని అమెరికా పదేపదే చెబుతోంది.

## రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత

(మొదటిపేజీ తరువాయి)
రూ.184.83 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, రూ.215.19 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.437.97 కోట్ల విలువైన ఇతర ఉచితాలు ఉన్నట్టు ఈసీ తెలిపింది. తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈనెల 23న జరుగనుంది. తమిళనాడులో ఒక విడతలో పోలింగ్ జరుగనుండగా, బెంగాల్‌లో రెండు విడతలుగా జరుగునుంది. అక్కడ రెండో విడత పోలింగ్ ఈనెల 29న ఉంటుంది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో పాటు ఇప్పటికే పోలింగ్ పూర్తయిన అస్సాం, కేరళ, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు మే 4న ప్రకటిస్తారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ రుద్ర హోమం





**అనకాపల్లి జిల్లా బ్యూరో/ఎలమంచిలి ప్రజా ప్రతిభ ఏప్రిల్ 22:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ వేద పాఠశాలలో అనుగ్రహం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాసేవ పట్ల అంకితభావంతో రాష్ట్ర అభివృద్ధి ప్రజాసంక్షణం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని అదేవిధంగా తిరిగి సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా జీవితంలో బాధ్యతలను యధావిధిగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు అసలు ఆకాంక్షలను నెరవేర్చి దిశగా మరింత ఉత్సాహంతో సేవలందించాలని ఆయనకు దేవుని ఆశీస్సులు లభించి త్వరగా కోలుకోవాలని ప్రజలకు అందుబాటులో తమ సేవలను వినియోగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా కార్యక్రమంలో వేద పండితులు కూటమినేతలు పాల్గొన్నారు

## వెలుగు వీవోఏలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ





**మాడుగుల, ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ:**
మహిళా సంఘాలకు చేదోడుగా ఉండాలనే లక్ష్యంలో వెలుగు వీవోఏలకు రాష్ట్ర ప్రభుత్వం 5జీ స్మార్ట్ ఫోన్స్ పంపిణీ చేపట్టిందని మాడుగుల ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తి బుధవారం బండారు అన్నారు. మాడుగుల పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద వెలుగు ఆధ్వర్యంలో 62 మంది వెలుగు వీవోఏలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు నందారపు సన్యాసిరావు, టిడిపి మండల కార్యదర్శి పుప్పాల రమేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ, కింతలి కోపరేటివ్ అధ్యక్షులు ఉందూరు దేముడు, క్లస్టర్ ఇన్చార్జ్ భీశెట్టి విజయలక్ష్మి, వడ్డిరాజ్ కుమార్ స్మార్ట్ ఫోన్స్ పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా పొదుపు సంఘాల బలోపేతానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వేగంగా చేరవేయడానికి ఈ ఆధునికత ఎంతో అవసరమని భావించి ప్రభుత్వం ఈ స్మార్ట్ ఫోన్స్ అందించే ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యంగా ఈ స్మార్ట్ ఫోన్ ద్వారా స్వయం సహాయక సంఘాల లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయడానికి వీలుంటుందని అన్నారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి సంఘాలకు మధ్య సమాచార మార్పిడి వేగవంత అవుతుందన్నారు. అనంతరం వెలుగు వివోఏలు థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వెలుగు విఓఏలు ఎమ్మెల్యే బండారి సత్యనారాయణమూర్తి ఘనంగా సాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం వి.రమణికుమారి, మేడపురెడ్డి శ్రీనివాస్, వెలుగు సిసిలు బి.కొండయ్య, కే.శ్రీనివాసరావు, ఎల్. పైడిరాజు, వెలుగు సిబ్బంది, సుంకరి సింహాచలం నాయుడు, నాయన సత్యనారాయణ, వి.ఝాన్సీ, మజ్జి నాయుడు, అవురువాడ చక్రవర్తి, సుంకరి శ్రీనివాసరావు, కుమార్ రాజా పాల్గొన్నారు.

## మోదకొండమ్మ ఆలయం వద్ద షాపుల వేలం

**- రూ.37వేలు నెలసరి అద్దెకు గరిష్ట వేలం పాట పాడిన హల్వా షాప్**

**మాడుగుల,ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల శ్రీమోదకొండమ్మ ఆలయం వద్ద బుధవారం ఉదయం ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, కమిటీ సభ్యులు శ్రీనాథు శ్రీనివాసరావు, భీమరశెట్టి పైడియ్య నాయుడుతో పాటు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మోదకొండమ్మ ఆలయం ఆవరణలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లో ఐదు షాపులను వేలంపాట నిర్వహించారు. దీనికి సంబంధించి హల్వా షాపు నెలకు రూ.37వేలు అద్దె చెల్లించే విధంగా వేలంపాటలో యర్రంశెట్టి కిషోర్ పాటను దక్కించుకున్నారు. అలాగే ఆలయానికి వచ్చే భక్తులకు వంట చేసుకునేందుకువంట సామాగ్రి అద్దెకు ఇచ్చేందుకు నెలకి 1600 చొప్పున అద్దె చెల్లించేందుకు వేలం పాటలో గంద్రెడ్డి గణేష్ వేలంపాటలో దక్కించుకున్నారు. అలాగే పాన్షాప్ నిర్వహించేందుకు నెలకు 5వేలు చొప్పున అద్దె చెల్లించే విధంగా యర్రంశెట్టి కిషోర్ వేలంపాట ద్వారా దక్కించుకున్నారు. టి. టిఫిన్, భోజనం అందించేందుకు ఈ షాప్కు నెలకి రూ.2100 చొప్పున చెల్లించేందుకు కోడూరు రమణమ్మ పాట దక్కించుకున్నారు. వేలంపాటలో షాపులు పాడిన వారు మూడు నెలలు అద్దెను ముందుగా చెల్లించాలని కమిటీ ఆర్మానం తీర్మానం చేశారు. షాపుల కాలపరిమితి ఒక సంవత్సరం మాత్రమే ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.

# బిసిటి కేవికేలో నాటు కోళ్ల పెంపకంపై ముగిసిన శిక్షణా కార్యక్రమం





**అనకాపల్లి జిల్లా బ్యూరో/రాంబిల్లి (జర్నలిస్ట్ నాగేశ్వరావు) ప్రజా ప్రతిభ ఏప్రిల్ 22 :**
బీసీటీ – కృషి విజ్ఞాన కేంద్రం, హరిపురంలో ఏప్రిల్ 20, 21 మరియు 22 తేదీలలో మూడు రోజులపాటు నాటు కోళ్ల పెంపకంపై నైపుణ్య శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమంలో నాటు కోళ్ల పెంపకం, వాటి యాజమాన్యం, రోగాల నివారణ చర్యలు, టీకాల విధానం మరియు తక్కువ ఖర్చుతో మేత తయారీ వంటి అంశాలపై రైతులకు నైపుణ్య శిక్షణ అందచేసినట్లు పశువైద్య శాస్త్రవేత్త డా. విజయ రాజ్ఞి తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొన్న రైతులు, నాటు కోళ్ల పెంపకంపై తమకు మంచి అవగాహన పెరిగిందని, పొందిన విషయ పరిజ్ఞానం ద్వారా నాటు కోళ్ళ పెంపకం ఒక వ్యాపార శైలిలో ముందుకు నడిపించే ధైర్యం పెరిగిందని అభిప్రాయపడ్డారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన కోళ్ల పెంపకం చేపట్టడం ద్వారా రైతులు సంవత్సరం పొడవునా స్థిరమైన ఆదాయం పొందవచ్చని ఇంచార్జి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, భూసార శాస్త్రవేత్త శ్రీ హరి రావు బుర్ల పేర్కొన్నారు. 2026 ఏప్రిల్ 22 (బుధవారం) నాడు శిక్షణ పూర్తి చేసిన రైతులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డా. వాన ప్రసాద్, డా. శివ, నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ శిక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 20 మంది ఔత్సాహిక రైతులు పాల్గొన్నారు.

# కడుపు నిండా.. ఆనందం

- పేదల కడుపు నింపే 'అన్న క్యాంటీన్'
- పేదలకు స్వయంగా భోజనం వడ్డిస్తున్న ఎంపీ బైరెడ్డి శబరి
- అన్న క్యాంటీన్ల వద్ద పెరిగిన రద్దీ
- 'అన్న క్యాంటీన్లు పేదల పాలిట వరప్రసాదంగా మారుతున్నాయి.
- పేదల పాలిట మహనీయుడు







**నంద్యాల బ్యూరో ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ :**
నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఉన్న అన్నా క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు నిరుపేదలకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రెడ్డి మాట్లాడుతూ నిరాశ్రయులు, నిరు పేదలకు మూడు పూటలా నాణ్యమైనా ఆహారాన్ని అందించేందుకు. ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'అన్న క్యాంటీన్లు పేదల పాలిట వరప్రసాదంగా మారుతున్నాయి. ఉదయం అల్పాహారం, మద్యాహ్నం, రాత్రి భోజనం రూ. అందిస్తుండటంతో పేదలు కడుపు నిండా భోజనం చేస్తున్నారు. నిరుపేదలు, ఆపన్నులు వెళ్లి నామమాత్రపు ఖర్చుతో నాణ్యమైన ఆహారాన్ని సంతృప్తిగా ఆరగిస్తున్నారు. పేదల ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లోనే ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడంతో కూలీలు, నిరుపేదలు ఎలాంటి ఆధారం లేని వారు తరలివస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి ఎదురుగా, ఐస్లాండ్ ఎదురుగా రెండు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. ఇందులో నిత్యం ఒక్కో దానిలో రోజుకు 1500 నుండి పేదలు ఆకలి తీర్చుకుంటున్నారు.

పేదల ఆకలి తీర్చడం కోసం సీఎం చంద్ర బునాయుడు అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించి పేదల ఆకలి తీర్చడం గొప్ప సంకల్పం ఇంతటి గా అవకాశల సీఎం చంద్రబాబుకు దక్కడం అధ్బుహ ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసలం నిరంతరం శ్రమించే వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రెడ్డి ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గైబూసా, ఆళ్లగడ్డ :**
పేదలకు మూడు పూటలా అన్నంటీన్ల వద్ద భోజనం పెడుతున్న మహనీయుడు సీఎం చంద్రబాబునాయుడు. తల్లిదండ్రులకు పట్టెడు భోజనం పెట్ట లేని కొడుకులు ఉన్న ఈ సమాజంలో అతి తక్కువ. ధరకు రూ.5కే కడుపు నిండా భోజనం పెట్టి పేదల ఆకలి తీర్చడం ఎంతో ఆనందంగా ఉంది. పేదలం దరూ సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటారు. గత ప్రభుత్వ హయాంలో నాలాంటి పేదలు భోజనం కోసం అల్లాడిపోయారు.

**అన్న క్యాంటీన్ ఆదుకుంటోంది :**
కుటుంబంలోని వారు నాకు దూరమయ్యారు. ఇంటింటికి పేపర్లు పంచుతూ వాటి ద్వారా వచ్చిన కమిషన్తో నన్ను నేను పోషించుకుంటున్నాను. హోటళ్లలో ఎక్కువ ధరకు భోజనాన్ని తినలేని పరిస్థితి ఇలాంటి పరిస్థితులలో అన్న క్యాంటీన్లు అనుకుంటున్నాయి. రూ.3కి కడుపునిండా అన్నం తింటూ సంతృప్తిగా జీవిస్తున్నాను. ఇవాళ ఉచితంగానే భోజనం అందజేశారు.


**దస్తగిరి, నంద్యాల**

**రోగుల సహాయకులకు ఆసరాగా :**
నాది రుద్రవరం మండలం యర్రగుడిదిన్నె. అనారోగ్య సమస్యల కారణంగా పలుమార్లు వైద్యం నిమిత్తం నంద్యాలకు వస్తుంటాను. వైద్యానికే డబ్బులు సరిపోవు. అలాంటి పరిస్థితిలో హోటలు వెళ్లి తినే ఖర్చును మిగుల్చుకోవడానికి ప్రయత్నించేదాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన అన్నక్యాంటీన్లో తక్కువ ధరకే రుచికరమైన భోజనాన్ని ఆరగిస్తున్నాను. ఈ పథకం ఏర్పరిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు పదికాలాల పాటు. చల్లగా ఉండాలి.

లక్ష్మీనరసమ్మ

# వైయస్సార్ పార్టీ నాయకులకు ఘన నివాళి

**నాతవరం, ఏప్రిల్,22,(ప్రజా ప్రతిభ)**
నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ బుధవారం మండలానికి చెందిన దివంగత వైఎస్ఆర్ పార్టీ నాయకుల వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటాలకి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు ముందుగా చెర్లోపాలెం పంచాయతీ మాజీ సర్పంచ్ స్వర్గీయ మాకిరెడ్డి వెంకటరమణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు నాతవరం జడ్పిటిసి కాపారపు అప్పలనర్స, భర్త స్వర్గీయ కాపారపూ వెంకటరమణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు సాగిన లక్ష్మణమూర్తి, జడ్పిటిసి కాపారపు అప్పలనరస, మాజీ సర్పంచ్ గొల్లగానీ రాణి మండల వైస్ ఎంపీపీ పైల సునీల్, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు లగుడు నాగేశ్వరరావు, వైయస్సార్ పార్టీ మేధావుల విభాగం అధ్యక్షులు పైల పోతురాజు, మాజీ ఉప సర్పంచ్ కరకరాజు మండల యూత్ అధ్యక్షులు బండారు నాయుడు, చెర్లోపాలెం మాజీ సర్పంచ్ మాకిరెడ్డి శిరీష, వలసంపేట వైసీపీ నాయకులు ఇటముశెట్టి శ్రీనివాస్, అప్పిరెడ్డి మహేష్, సబ్బవరపు మునసబు తదితరులు పాల్గొన్నారు



# గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం

## - రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు చాణుక్య



**అరకులోయ,ఏప్రిల్ 22( ప్రజాప్రతిభ ):**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం ప్రతి కార్యకర్త అజెండా అని వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర ఉప అధ్యక్షులు రేగం చాణుక్య అన్నారు. అనంతగిరి మండలం వేంగడ గ్రామంలో పంచాయతీ మాజీ సర్పంచ్, సోడేపల్లి బుట్టన్న, వాలసీ మాజీ సర్పంచ్ జన్ని సన్యాసిరావు, అనంతగిరి వైసీపీ మండల అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ మరియు వైయస్సార్సీపి కార్యకర్తలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు రేగం, చాణుక్య మాట్లాడుతూ గ్రామస్థాయిలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతమే లక్ష్యమన్నారు. మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్తూ గ్రామ స్థాయిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే పార్టీ ముఖ్య అజెండా అని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో జగనన్న కార్యకర్తలకు అత్యంత గౌరవంతో కూడిన పరిపాలన కొనసాగిస్తారని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ఎన్నడూ లేని విధంగా దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బలోపేతం ద్వారా రాబోయే కాలంలో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో అనంతగిరి మండలం వైయస్సార్సీపి ఉపాధ్యక్షులు మధుసూదన్, వైఎస్ఆర్సిపి మండల యూత్ ప్రెసిడెంట్ రాజు,వాలసీ గ్రామ పంచాయతీ పార్టీ లీడర్ అధ్యక్షులు, కార్యకర్తలు రవి,



రేగం చాణుక్య. రాష్ట్ర యువజన యువజన విభాగం ఉపాధ్యక్షులు.

ప్రసాద్, దుక్కు వెంగడ గ్రామ పెద్దలు మచ్చిరాజు వైయస్సార్సీపి కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

**గ్రామస్థాయిలో కోర్ కమిటీ అధ్యక్షులు నియామకం.**

రేగం చాణుక్య.

**రాష్ట్ర యువజన యువజన విభాగం ఉపాధ్యక్షులు.**

పార్టీ అధ్యక్షులు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో కోర్ పార్టీ మరియు 6 తప్పనిసరి అనుబంధ విభాగాల (యూత్,మహిళ,స్టూడెంట్,సోషల్ మీడియా,రైతు,ఎస్టి,) నిర్మాణం మరియు క్యాడర్ గుర్తింపు కార్డ్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నాము. ప్రతి పంచాయతీ గ్రామస్థాయిలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. వ్యక్తిగతంగా ఫాలోఅప్ తీసుకుని,ఈ మొత్తం ప్రక్రియ మండల కమిటీ పంచాయతీ కమిటీ సభ్యులు వేగంగా పూర్తయ్యేలా చూసుకోవాలి.

## అడపవలసలో శ్రీశ్రీశ్రీ మల్లమ్మ తల్లి

# గృహ జాతర పోస్టర్స్ ఆవిష్కరణ



**ఆలూరి జిల్లా/ డుంబ్రిగూడ, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ)**


డుంబ్రి గుడ మండలం సాగర పంచాయతీ అడపవలస గ్రామంలోబుధవారం. జాతర పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడపవలస గ్రామ సమీపంలో కొండమధ్యలోవెలసిన గిరిజన ప్రాంతా ఆరాధ్య దైవం భక్తులు కోరిన కోరికలు తీర్చే కల్పవళి శ్రీశ్రీశ్రీ మల్లమ్మతల్లి గృహ జాతర ఈ నెల 29. 4. 2026 న బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏ ర్పాట్లు చేశామని చెప్పారు. యావన్మంది పురప్రజాలు. భక్తులు అభిమానులుఅమ్మవారి దర్శనాలు తీర్థ ప్రసాద ములుపొందు గోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఉత్స వ కమిటీసలహాదారు లు. బిసాయి. మూర్తిఅధ్యక్ష కార్యదర్చు లు. తామర్ల. సూర్యనారాయణ. బురిడీ. మోహన్ రావు. కొర్ర. తిరుపతి. తామర్ల. వెనుబురిడీ. నుకరాజు. వంత ల. సురేష్కు మార్. పా లకి. శ్రీకాంత్. చెడ్డ. శివకుమార్. చెడ్డ. మశదేవ్. తామర్ల. పాపారావు. చెడ్డ. కమేశ్వరవు. కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

# వయోవృద్ధులను

# తల్లిదండ్రులను అనాధలు చేయొద్దు

## - చింతూరు సంతలో వినూత్న కళాకారుల ప్రదర్శన





**చింతూరు.ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వయోవృద్ధులను తల్లిదండ్రులను అనాధలుగా చేయవద్దని వారిని జాగ్రత్తగా ప్రేమతో చూసుకోవాలని ప్రజల్లో అవగాహన కలిగించే విధంగా కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా చింతూరు బుధవారం సంతలో కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. వయోవృద్ధులపై జాతీయ కార్యాచరణ కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం పలు ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యచరణలోని ముఖ్యంశాలు వయోవృద్ధులు తల్లిదండ్రులను పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 ఆంధ్ర ప్రదేశ్ తల్లిదండ్రుల వయోవృద్ధుల సంక్షేమ నియమావళి 2011 సమర్థత అమలు. తల్లిదండ్రులు మరియు వృద్ధుల పోషణ మరియు సంరక్షణ, వారసులచే నిరాదరణకు గురవుతున్న వయోవృద్ధులకు రెవెన్యూ డివిజనల్ వారీగా అనగా ఆర్డీవో సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహణ నిర్వహించబడును. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అప్పి లేట్ ట్రీ బ్యునల్ నిర్వహణ వృద్ధాశ్రమాల ఏర్పాటు పర్యవేక్షణ నియంత్రణ వైద్య సదుపాయాలలో వయోవృద్ధులకు ప్రాధాన్యత మరియు బస్ ప్రయాణంలో వయోవృద్ధులకు రాయితీ కల్పించుట, వయోవృద్ధుల ప్రాణ మరియు ఆస్తుల రక్షణ సామాజిక న్యాయం ఒకరికి 4 వేల రూపాయలు వృద్ధాప్య పింఛను మంజూరు . వృద్ధుల కొరకు హెల్ప్ లైన్ నెంబరు 14 567 ఏర్పాటు చేయనైనది.

# ఎస్సైను కలిసిన సిపిఎం బృందం



**వరరామచంద్రపురం, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ ):**

కొత్తగా విధుల్లో చేరిన వి ఆర్ పురం ఎస్సై సాధిక్ ను సిపిఎం బృందం పుష్పగుచ్ఛం ఇచ్చి బుధవారం కలవడం జరిగింది. మండలంలో శాంతిభద్రతలు కాపాడడంలో మీతో పాటుగా మా సహాయం కూడా ఎప్పుడు ఉంటుందని సిపిఎం బృందం తెలిపింది. ముఖ్యంగా అతివేగ డ్రైవింగ్ లను అదుపు చేయాలని, అక్కడక్కడ గంజాయితో యువత చెడిపోయే ప్రమాదం ఉందని వీటిని అరికట్టాలని సిపిఎం బృందం ఎస్సై కు తెలిపింది. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, చిన్న మటపల్లి ఎంపీటీసీ పూనెం. ప్రదీప్ కుమార్ మండల నాయకులు పంకు సత్తిబాబు కారం సుందరయ్య,వడ్లది రమేష్,కమ్మచిచ్చు సత్యనారాయణ, చీరపు తాతబాబు, సోడి మల్లయ్య ఆత్మకూరి కాంతారావు తదితరులు ఉన్నారు.

# అమరజీవి కామ్రేడ్ మడకం

# వెంకయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం



**చింతూరు ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ)**

చింతూరు మండలం గూడూరు ఉమ్మడి పంచాయితీలు పరిధిలో కొత్తపల్లి. మోతుగూడెం గ్రామంలో రోడ్లు కరెంటు స్కూల్ బిల్డింగులు అంగన్వాడి బిల్డింగులు ఇలా గ్రామాల్లో అనేక సమస్యల మీద పోరాడిన గొప్ప నాయకులు అమరజీవి కామ్రేడ్ మడకం వెంకయ్య 21వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతూరు మండలం మారుమూల గిరిజన గ్రామం అయినటువంటి గూడూరు గ్రామంలో జన్మించిన మడకం వెంకయ్య ప్రజల సమస్యల మీద ఎప్పుడు నిరంతరం అధ్యయనం చేస్తూ పోరాటం చేస్తూ ఉండేవారు. గూడూరు. కొత్తపల్లి. మోతుగూడెం. గ్రామాల్లో రోడ్ల సమస్య కరెంట్ సమస్య మంచి నీళ్ళు సమస్య స్కూల్ బిల్డింగులు అంగన్వాడి బిల్డింగులు వీధిలైట్లు తునికాకు. ఉపాధి హామీ కోసం అనేక ఉద్యమాలు చేసినటువంటి గొప్ప నాయకులు అమరజీవి కామ్రేడ్ మడకం వెంకయ్య నిరంతరం ప్రజా సమస్యల మీద ఇట్టు ఎంపీపీగా ఉండి అలానే గ్రామాల్లో ప్రజానాయకుడుగా పేరుపొందినటువంటి గొప్ప నాయకులు మన్న మద్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. వెంకయ్య 21 వ వర్ధంతి సందర్భంగా ఆయనకి ఘన నివాళు లర్పించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గిరిజన ప్రాంతంలో రెండో పంటగా భావించే తునికాకు టెండర్లు ఇప్పటివరకు పడకపోవడం గిరిజన ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. వెంటనే తునికాకు టెండర్లు ప్రభుత్వం నిర్వహించి గిరిజన రైతులు కాదు కావాలని అన్నారు అలానే ఉపాధి హామీ ఫేషియల్య పెట్టి ఉపాధి హామీ కార్మికులకు ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొడియం లక్ష్మణ్ మండల కమిటీ సభ్యులు చింత రాంబాబు. మడకం రమేష్. గూడూరు గ్రామ శాఖ సభ్యులు. బాడిస శేషు. ఎస్ లక్ష్మి. బొగ్గుల వీరమ్మ. ధూబి రామయ్య. కోటేశ్వరరావు. భీమయ్య. తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో కార్యకర్తలే కీలక భాగస్వాములు

## - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**శృంగవరపుకోట ఏప్రిల్ 22. ( ప్రజా ప్రతిభ -ఎం. రమణ )**

నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కీలక అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ఎల్ కోటలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో ఆమె విస్తృత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలిత కుమారి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి, ప్రతి లబ్ధిదారుడికి అందాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెడుతోంది. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లి, వారి నమ్మకాన్ని మరింతగా చూరగొనాలి. కార్యకర్తలే పార్టీకి వెన్నుముక, వారి కష్టమే పార్టీ గెలుపుకు పునాది అని ఆమె అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు. అభివృద్ధి విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో చేపట్టబోయే కొత్త ప్రాజెక్టులు, మౌలిక వసతుల కల్పనపై కూడా ఆమె ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు, క్షేత్రస్థాయి కార్యకర్తలు మరియు ముఖ్య అనుచరులు పాల్గొన్నారు.

# బొంతువలస ఘాట్‌లో

# ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు

## - పెళ్లి సారే తీసుకువెళుతుండగా ఘటన





**గూడెం కొత్తవీధి ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ**

అల్లూరి జిల్లా జీకేవీధి మండలం బొంతువలస ఘాట్ రోడ్డు లో ఆటో బోల్తా పడింది. పెండ్లి సారే తీసుకువెళుతుండగా జరిగిన ఈ ఘటనలో ఆరుగురికి గాయాలయ్యాయి. స్థానికులు అందించిన వివరాల మేరకు జీకేవీధి మండలం పెదవలస గ్రామానికి చెందిన గిరిజనులు కొయ్యూరు తూరుమామిడి గ్రామంలో పెండ్లి ఇంటికి సారే తీసుకువెళ్లేందుకు మూడు ఆటోల్లో బయలుదేరారు. అయితే అందులో ఒక ఆటో బొంతువలస ఘాట్ రోడ్డు మలుపువద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో వేణుమూర్తి, సోములమ్మ, నాగమణి, సత్యారమణ , నూకరత్నం, హేమలత, రాములమ్మ, కాసులమ్మ గాయపడ్డారు. వీరిని పెదవలస ఫీడర్ అంబులెన్స్ ఈఎంటి జోరంగి గాంధీ సంఘటన స్థలానికి చేరుకుని పెదవలస ఆసుపత్రికి తరలించారు. అందులో వేణుమూర్తి, నాగమణి, సోములమ్మ కు తీవ్ర గాయాలు కావడంతో వారిని నర్సీపట్నం తరలించారు. ఈ ఘాట్ రోడ్డులో గత శుక్రవారం వ్యాన్ కొండకు ఢీకొట్టి పది మందికి గాయాలయ్యాయి. వారం రోజులు గడవకముందే ఆటో బోల్తా పడటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘాట్ రోడ్లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని సీఐ సుధాకర్ తెలిపారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## - ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఎల్.కోటలో ప్రజాదర్బార్



**శృంగవరపుకోట ఏప్రిల్ 22.. (ప్రజాప్రతిభ - ఎం.రమణ )**

ఎల్.కోట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్వయంగా పాల్గొని, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఓపికగా ఆలకించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 46 వినతులను ఆమె స్వీకరించారు. వీటిలో ప్రధానంగా పెన్షన్ల మంజూరుకు సంబంధించి 26 వినతులు, ఇళ్ల స్థలాల కేటాయింపు కోరుతూ 13 వినతులు అందాయని కార్యాలయ వర్గాలు తెలిపాయి. ప్రజలు సమర్పించిన వినతులపై ఎమ్మెల్యే లలితకుమారి తక్షణమే స్పందిస్తూ, ఆయా సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో ఏ ఒక్క అర్హుడు ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉండకూడదని, వచ్చిన ప్రతి వినతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యతని, ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు చేరాలన్నదే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ ప్రజాదర్బార్‌లో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తూర్పు లక్ష్మీపురంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన

**ప్రత్తిపాడు/తుని, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ) :**

మండలంలో తూర్పులక్ష్మీపురం గ్రామంలో,రాష్ట్రీయ గోకుల్ మిషన్,రాష్ట్ర పాడి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి హాజరయ్యారు.పాడి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు దీనిలో భాగంగా ఒక సంవత్సరం లోపు వయస్సు ఉన్న 40 పెయ్యి దూడల ప్రదర్శన చేపట్టారు.ప్రదర్శనలో పాల్గొన్న 40 పెయ్యి దూడలకు ఏలిక పాముల నివారణకు మందును దూడలకు అందించారు.అనంతరం లేగ దూడల పోటీలను నిర్వహించారు.ప్రథమ స్థానంలో వీరంరెడ్డి దొరబాబు, ద్వితీయ స్థానంలో పేరుపురెడ్డి సూరిబాబు,తృతీయ శ్రేణిలో మజ్జి శ్రీనుబాబు, గల లేగ పెయ్యి దూడల గెలుపొందగా ఆయారైతులకు నాయకుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ప్రదర్శనకు వచ్చిన లేగ దూడలకు లీవర్ టానిక్స్, మినరల్ బ్లాక్స్ అందించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ రైతులు తమ పాడిపశువులను పెంపొందించే దిశగా పశువర్ధక శాఖ సూచనలు పాటించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అండగా ఉండాలనే ధ్యేయంగా పెయి దూడలు ఉత్పత్తి పథకం ద్వారా రైతుకు ఎదసూది 150 రూపాయలు మాత్రమే అందిస్తుందని తెలిపారు. ప్రతి రైతు పాడి పశువుల అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇజ్జనగిరి ప్రసాద్, వీరంరెడ్డి దొరబాబు, నైనాలశెట్టి బృహత్,పెంటకోట మోహన్,గంగిశెట్టి ప్రసాద్,పశు సంవర్ధక శాఖ జేడీ కాంతారావు,చిక్కం బాలచంద్ర యోగేశ్వర్,పశు వైద్యాధికారులు ఈ సతీష్ కుమార్, సాయి కృష్ణ ,టీవీ కళ్యాణి,పంచాయతీ కార్యదర్శి ఆర్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటక రంగానికి ఊతం..

## బొడ్డవరలో 'హెలికాప్టర్ రెస్టారెంట్' ప్రారంభం





**శృంగవరపుకోట, ఏప్రిల్ 22: (ప్రజా ప్రతిభ- ఎం.రమణ )**

అరకు లోయకు ముఖద్వారంగా ఉన్న బొడ్డవర పంచాయతీ పరిధిలో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా సరికొత్త అడుగు పడింది. రోహిత్ వెంకట సాయి కంచర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఎం.సి.ఆర్,మల్టీ కుషన్ హెలికాప్టర్ రెస్టారెంట్‌ను స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి బుధవారం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఇలాంటి వినూత్న ప్రయత్నాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. బొడ్డవర ప్రాంతం అరకు వెళ్లే పర్యాటకులకు ప్రధాన కూడలి అని, ఇక్కడ ఇలాంటి అధునాతన రెస్టారెంట్ ఏర్పాటు చేయడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అత్యాధునిక హంగులతో, పర్యాటకులను ఆకట్టుకునేలా నిర్మించిన ఈ హెలికాప్టర్ రెస్టారెంట్ భవిష్యత్తులో ఈ ప్రాంత పర్యాటక ముఖచిత్రాన్ని మార్చే అవకాశం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రోహిత్ వెంకట సాయి కంచర్ల, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఇందుకూరు శ్రీనురాజు , సత్తిబాబు రాజు స్థానిక పార్టీ నాయకులు, పర్యాటక ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..


## సెంచూరియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్



**శృంగవరపుకోట, ఏప్రిల్ 22.( ప్రజా ప్రతిభ- ఎం.రమణ )**

కొత్తవలస మండలం కొత్తవలస హై స్కూల్ డిఫెన్స్ అకాడమీ ఎదురుగా ఉన్న సెంచూరియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ సినిమా గేయాలకు డాన్సులు చేసి అందర్నీ ఉత్సాహపరిచారు ఈ యొక్క కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థులు మరియు ప్రిన్సిపల్ బగాది రమణ మరియు కరస్పాండెంట్ పైడి ప్రసాదులు వైస్ ప్రిన్సిపాల్ స్వప్న,సెకండ్ క్లాస్ టీచర్ లావణ్య యూకేజీ టీచర్ దివ్య, ఇంగ్లీష్ టీచర్ హిందీ టీచర్ మిగిలిన టీచర్స్ పాల్గొని చిన్నారులను అభినందించారు

## అక్షర పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



**తుని ,ఏప్రిల్ 22 ( ప్రజా ప్రతిభ):**

తుని అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి . ఇందుకు ముఖ్య అతిథిగా తుని టౌన్ సర్కిల్ ఇనస్పెక్టర్ గీత రామకృష్ణ గారు పాల్గొనారు.వారు సభను ఉద్దేశిస్తూ పిల్లలకు మంచి భవిషత్తు ఇవ్వాలి.డ్రగ్స్ బారిన పడవద్దు,మైనారిటీ తీరకుండా వాహనాలు ఇవ్వవద్దు అని తెలియజేశారు.మరియు తుని రైల్వే సర్కిల్ ఇనస్పెక్టర్ గారు కూడా వచ్చి వేడుకకు మంచి సందేశం అందించారు. అక్షర పబ్లిక్ స్కూల్ స్థాపించి సుమారు 20 సంవత్సరాలు గడిచాయి,స్కూల్ కరస్పాండెంట్ గుడపర్తి అప్పలనాయుడు, రత్నం దంపతులు మరియు వారి తనయుడు యశ్వంత్ స్కూల్ యాజమాన్య విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## జనగణనపై అవగాహన కార్యక్రమం





**ప్రత్తిపాడు/తుని, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనాభా గణనను డిపార్ట్మెంట్ ఒఫ్ పోలిటికల్ సైన్స్,ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా.డి సునీత అధ్యక్షతన అవగాహన కార్యక్రమ్యాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ జనగన ప్రతి పది సంవత్సరాలకు ఒక సారి జరుగుతుందని దీని వల్ల దేశ జనాభా,పురుషులు,మహిళలు,చిన్న పిల్లలు ఇలా చాలా విషయాలు డేటా ఏర్పాటుచేయడం జరుగుతుందని కాబట్టి అందరూ స్వీయ జనగణనలో పాల్గొని జనగణన నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి తహశీల్దార్ కె.కుశరాజు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ సెల్ఫ్-ఎన్యూమరేషన్ అంటే జనాభా గణనలో మన వివరాలను మనమే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం. అని అధికారిక పోర్టల్ ద్వారా 2027 జనగణన కోసం ఏప్రిల్ 16, 2026 నుండి ఈ సదుపాయం ప్రారంభమైందని మొబైల్ నంబర్, ఆధార్ కార్డుతో లాగిన్ అయి కుటుంబ,వ్యక్తిగత వివరాలను నమోదు చేసి, రిఫరెన్స్ నంబర్‌ను సేవ్ చేసుకోవాలని,పేరు,వయస్సు, విద్య,ఉద్యోగం,వివాహ స్థితి,భాష, మతం,ఇంటి అడ్రస్,సభ్యుల సంఖ్య, హౌసింగ్ వివరాలు నమోదు చేసి సబ్మిషన్ చేయాలని తరువాత వచ్చే రిఫరెన్స్ ఐడిని భద్రపరుచుకోవాలని తెలియజేశారు.ఈ ప్రక్రియ తప్పులు లేకుండా సురక్షితమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లో చేయాలని .సెల్ఫ్-ఎన్యూమరేషన్ పూర్తి చేసిన వారికి కూడా ఎన్యుమరేటర్ (గణకుడు) ఇంటికి వచ్చినప్పుడు ఈ నంబర్ చూపించాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమమలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ,వైస్ ప్రిన్సిపాల్ కె. వేంకటేశ్వర రావు, అధ్యాపకులు వి రామ రావు , కె. సురేశ్. శివప్రసాద్. వీరభద్ర రావు, ఎస్కే మదీనా,శ్రీ లక్ష్మి ,కె బంగార్రాజు,మేరి రొసిలిన పుష్పా , సతీశ్,అధ్యపకేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్డులు పాల్గొన్నారు.

## మురళిరాజు పర్యటనకు విశేష స్పందన



**ప్రత్తిపాడు/తుని,ఏప్రిల్,22(ప్రజా ప్రతిభ):**

ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ సిపి నాయకుడు, నరసాపురం పార్లమెంటు పరిశీలకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు బుధవారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించాడు.ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరుగుతున్న కుటుంబ శుభకార్యాలకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ఆనందంలో భాగస్వామిగా నిలిచాడు.ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో మాగాపు పూరీజగన్నాధం కుమారుడు వెంకట సత్యనారాయణ (నాని) పెళ్లికొడుకు కార్యక్రమంలో పాల్గొని వరుడికి ఆశీర్వాదాలు అందించాడు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా అదే గ్రామంలో దిబ్బిడి శ్రీనుబాబు కుమార్తె గంగా భవాని మోదమాంబ పెళ్లి కుమార్తె కార్యక్రమంలో పాల్గొని వధువుకు ఆశీర్వాదాలు అందజేశాడు.ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,మాగపు ప్రసాద్ రావు, మాగపు శివ,అడపా ప్రకాష్ తదితరులు, అలాగే మాగపు,దిబ్బిడి కుటుంబ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.తదుపరి ప్రత్తిపాడు మండలం ఏలేశ్వరం పట్టణంలో లారీ యూనియన్ ఆఫీస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఒణీ ఫంక్షన్ కార్యక్రమానికి హాజరయ్యాడు. లింగంపర్తి గ్రామానికి చెందిన తోటకూర రామకృష్ణ కుమార్తె గుణ సుస్మిత ఒణీ ఫంక్షన్ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించాడు.ఈ సందర్భంగా పిల్లలు విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించాడు.ఈ కార్యక్రమంలో జువ్వల సత్యనారాయణ, బొల్లు నాగేశ్వరరావు, కోన బాబ్జి, తోటకూర వీరబాబు, చిట్టూరి సీతారామ స్వామి, జువ్వల రాంబాబు, పెరుమాళ్ళకోవెల రాము, జువ్వల శ్రీ ఆంజనేయులు (మెండేస్) తదితరులు పాల్గొన్నారు.మురళిరాజు పర్యటన సందర్భంగా ప్రజలతో మమేకమై, వారి సమస్యలు తెలుసుకుంటూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వాగతం పలికారు.

## ఈ నెల 27 న అన్నవరంలో శ్రీ అనంతలక్ష్మి


### - సత్యదేవుని దివ్య కళ్యాణ మహోత్సవం



**ప్రత్తిపాడు/తుని, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):**

ప్రముఖ పుణ్య క్షేత్రం అన్నవరంలో ఈ నెల 27 తేదీన జరగనున్న శ్రీ అనంతలక్ష్మీ సత్యదేవుల దివ్య కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని ఆలయ చైర్మన్ ఐ.వి.రోహిత్,ఈవో నల్లం సూర్య చక్రధరరావు ఆదేశాల మేరకు ఆహ్వాన పత్రికలు భక్తులకు అందజేస్తున్నానని సత్యదీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణ బాబు తెలిపారు.ఈనెల 26వ తేదీ నుండి మే 2వ తేది వరకు అన్నవరం పుణ్యక్షేత్రంలో అనంతలక్ష్మీ సత్యదేవుల దివ్య కళ్యాణ మహోత్సవం అత్యంత రమణీయంగా నిర్వహించబడుతోందని తెలిపారు.దీనిలో భాగంగా బుధవారం పెద్దనాపల్లి,యర్రవరం,తిరుమాలి, ఏలేశ్వరం,లింగంపర్తి, భద్రవరం,సిరిపురం,చిన్నింపేట గ్రామాలలో స్వామివారి కళ్యాణ ఆహ్వాన పత్రికలను భక్తులకు అందజేస్తూ ప్రచారం చేపట్టారు.ఈ నెల 26 న ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి స్వామి అణివేటి మండపం వద్ద స్వామి అమ్మవారిని పెళ్ళికొడుకు పెళ్ళికుమార్తె చేయడం,రాత్రి 7 గంటలకు ఎదుర్కోలు ఉత్సవాలు,27.4.26 సోమవారం రాత్రి 9 గంటలకు శ్రీ అనంతలక్ష్మి సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం జరుగుతుందని,భక్తులందరూ స్వామి కళ్యాణాన్ని చూసి తరించాలని కృష్ణబాబు తెలిపారు.కళ్యాణం గురించి భక్తులకు వివరిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేసారు.అలాగే ఈ నెల తేదీ గురువారం సాయంత్రం 4 గంటల నుండి కొండ దిగువన తొలి పాదాల వద్ద నుండి రథోత్సవం జరుపబడుతుందని భక్తులు గమనించాలని కోరారు.మే 2 శనివారం రాత్రి 7 గంటల నుండి నిత్య కళ్యాణ మండపం వద్ద స్వామి అమ్మవార్ల శ్రీ పుష్పయాగం మహోత్సవంలో భక్తులు పాల్గొనాలని స్వామి అమ్మవారు ఆశీస్సులు పొందాలని కృష్ణబాబు తెలియజేశారు ఈ ప్రచారంలో భక్తులు సూర్యావతి,గంగాపార్వతి,వీరబాబు,ఈశ్వరరావు,నాగలక్ష్మి తదితర భక్తులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు



**ప్రత్తిపాడు/తుని, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):**

రౌతులపూడి మండలంలో ఉన్న ములగపూడి,మల్లంపేట,ఎస్.పైడిపల నల్ల రాతి క్వారీల నుంచి,రాంబిల్లి మండలంలో రాజన్నపేట నిర్మాణ పనులకు రక్షణ చర్యలు లేకుండా లారీ బాడీ ఎత్తుకు మించి బండరాలను తరలిస్తున్న రోడ్డుపై గట్టుకుల వద్ద బండరాల్లో కింద పడి పాదచారులకు వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉన్నాయని నిబంధనలు పాటించకపోతే పర్మిట్ల రద్దు చేస్తామని రవాణా శాఖ అధికారి హెచ్చరించారు.లారీలు టిప్పర్లు పరిమితికి మించిన వేగంగా నడపడం వల్ల రోడ్లపై మట్టి పడిపోతుందని స్థానికులు అంటున్నారు దీనిపై రవాణా శాఖ అధికారి బి శ్రీనివాస్ స్పందించి లారీలకు 50 వేల రూపాయల జరిమానా విధించి ఇకపై ఎటువంటి పర్మిట్ లేకుండా ఉన్నట్లు అయితే వాహనాలు సీజ్ చేస్తావని ఆయన హెచ్చరించారు.

## గోకవరం. ఏపీ డిప్యూటీ సీఎం

## పవన్ కల్యాణ్ తొందరగా కోలుకోవాలి

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన. గోకవరం మండలం జన సేన నాయకులు..



**గోకవరం ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల శాస్త్ర చికిత్స చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్నారని ఆయన తొందరగా కోలుకోవాలని ప్రజలకు సేవ చేయాలని ఆయురారోగ్యాలతో బాగుండాలని గోకవరం మండల జనసేన నాయకులు అలాగే కార్యకర్తలు గోకవరంలో ఉన్న శివాలయం లో పరమశివునికి ప్రత్యేక పూజలు అభిషేకశీ నిర్వహించి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మీ అందరం పనిచేస్తున్నామని ఆయన ఆశయాలు ను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గోకవరం మండల జనసేన నాయకులు టౌన్ ప్రెసిడెంట్ పదిలం మురళి .యూత్ ప్రెసిడెంట్ సుబ్బారావు నవనాసి విష్ణు. ప్రగడ ప్రభ. ఉంగరాల శివాజీ. చర్లపల్లి ప్రసాద్ నక్క రామరాజు. మైపాల పాండు . టమాటాపూ కన్నా . కలిగిన నాగు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇసుక ర్యాంపుల్లో 'మీడియా ఖర్చు'పై వివాదం...

**- రూ.78 వేల చెల్లింపులు ఎవరికీ?**

**- స్పష్టత కోరిన విలేకరులు...**

**- నకిలీ విలేకరుల పేరుతో డబ్బుల వ్యవహారాలపై ఆగ్రహం...**

**సీతానగరం ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ న్యూస్)**

సీతానగరం, మండలంలోని కాటవరం, మునికొడవలి, రఘుదేవపురం, సింగవరం ప్రాంతాల ఇసుక ర్యాంపుల్లో రూ.78 వేల మేర "మీడియా ఖర్చు" పేరిట చెల్లింపులు జరిగినట్టు నిర్వాహకులు చెప్పడం వివాదానికి దారితీసింది. ఈ మొత్తం ఎవరికి ఇచ్చారు? ఏ మీడియా ప్రతినిధులకు అందించారు? అనే అంశాలపై స్థానిక విలేకరులు స్పష్టత కోరుతున్నారు.స్థానికంగా పనిచేస్తున్న జర్నలిస్టులు మాట్లాడుతూ తాము ఎలాంటి చెల్లింపులు స్వీకరించలేదని స్పష్టం చేశారు. "మీడియాకు ఇచ్చాం" అంటూ చెప్పడం ద్వారా నిజమైన విలేకరుల ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నమని ఆరోపించారు. నకిలీ విలేకరుల పేరుతో డబ్బుల లావాదేవీలు జరిగాయా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇసుక ర్యాంపు నిర్వాహకులు వెంటనే వివరాలు వెల్లడించాలని, ఎవరికి ఎంత మొత్తాన్ని ఇచ్చారో రికార్డులతో బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునేలా చూస్తామని హెచ్చరిస్తున్నారు. పారదర్శకత పాటించి, అసత్య ప్రచారాలను నివారించాలని విలేకరులు సూచించారు.

కథనం =ఖ నాయుడు.. సూర్య న్యూస్ జిల్లా స్టాపర్...

## జేఈఈ మెయిన్స్‌లో 73వ ర్యాంక్ సాధించిన నాగ సూర్య ధావన్



**గోకవరం ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ న్యూస్ )**

గోకవరం గ్రామానికి చెందిన పదిలం మురళి ( విశాఖ డెయిరీ) జన సేన నాయకులు. కుమారుడు. కాతేరు తిరుమల కాలేజ్ లో చదువుతున్నారు. నాగ వెంకట సూర్య ధావన్ ఇటీవలే మెయిన్స్ లో ఎగ్జామ్ రాసి మెయిన్స్ లో 73 ర్యాంకు సాధించారు. అని తిరుమల కాలేజ్ అదినేత తిరుమల రావు తెలిపారు..తిరుమల ఐఐటీ ఉ మెడికల్ అకాడమీ విద్యార్థులు సత్తాచాటారు. రాజ కేటగిరీలో డి.శ్రీవేద్ ఆలిండియా ఫస్ట్ ర్యాంకు, ఓపెన్ కేటగిరీలో 34వ ర్యాంకు సాధించినట్లు ఆ సంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు వెల్లడించారు. ఓపెన్ కేటగిరీలో 17మంది వెయ్యిలోపు ర్యాంకులు సాధించారని తెలిపారు. కోచింగ్ తీసుకున్న విద్యార్థుల్లో 4,092 మంది అడ్వాన్స్ పరీక్షకు అర్హత పొందటంతో తమ సక్సెస్ రేట్ 91 శాతం నమోదైందన్నారు.

## ఘనంగా 8వ పోషణ్ పక్వాడ కార్యక్రమం






**పలమనేరు ఏప్రిల్ 22( ప్రజా ప్రతిభ)**

పలమనేరు రూరల్ మండలం మొరం పంచాయతీ పరిధిలోని కురపల్లి, కోలమాసనపల్లి పంచాయతీ దుగ్గినవారిపల్లి అంగన్వాడి కేంద్రాల్లో ఎనిమిదవ పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఐ సి డి ఎస్, సూపర్వైజర్ మాధవి లత బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐ సి డిఎస్ ,సి డి పి ఓ ఉమారాణి ముఖ్య అతిథిగా హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పోషన్ పక్వాడ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని అక్కడ హాజరైన పిల్లల తల్లిదండ్రులకు క్లుప్తంగా వివరించారన్నారు. ఈవారం థీమ్ అయినా నాన్నతో కథలు సమయం, తండ్రులు కథలు చెప్పి చిన్నారుల్లో అక్షరాస్యతను ప్రోత్సహించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల్లో గర్భధారణ, రెండు సంవత్సరాల వరకు తల్లి పోషణ, శిశు సంరక్షణ, 2 సంవత్సరాలు వరకు పిల్లల్లో కలిగే బృహర్దశ వంటి విషయాలను క్లుప్తంగా వివరించారు. ఆట, పాటల వైపు పిల్లలను ఆకర్షింప చేయాలని, స్క్రీన్, టీవీ, స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉంచాలన్నారు. పిల్లలకు జంక్ ఫుడ్ నుండి హెల్తీ ఫుడ్ వైపు మళ్లించాలని తల్లిదండ్రులను కోరారు. సూపర్ డాడ్, వంటల పోటీలు, నిర్వహించడంతోపాటు గర్భవతులు, బాలింతలకు న్యూట్రిషన్ కిట్లు అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపియం, అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, సంఘమిత్రలు స్థానికులు పాల్గొన్నారు.

## ముఖేష్ కుమార్ సింగ్ ను పట్టాల పై నుండి తప్పించిన ఇద్దరు హెడ్ కానిస్టేబుల్

**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):**




తేదీ 21.4. 20 26 న రాత్రి సుమారు 10.00 గంటల సమయంలో గూడూరు రైల్వే స్టేషన్ నుంచి చెన్నై ఔటర్ సిగ్నల్ నెల్ క్యాస్ట్ దగ్గరలో ఒక గుర్తు తెలియని వ్యక్తి పట్టాలపై రైలు పట్టాలపై కూర్చొని ఉండగా అదే సమయంలో రైలు చెన్నై నుంచి గూడూరు వస్తుశీడగా చెన్నై ఔటర్ సిగ్నల్ పాయింటు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ గూడూరు వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ మస్తానయ్యలు సదరు పట్టాలపై ఉన్న వ్యక్తిని చూచి పక్కకు తప్పించి కాపాడి వివరాలు అడుగ్గా సదరు వ్యక్తి పేరు ముఖేష్ కుమార్ సింగ్ తండ్రి పేరు బజాజ్ సింగ్ వయసు 42 సంవత్సరాలు ఇండోర్ మధ్యప్రదేశ్ చెందిన వ్యక్తిగా తెలిపి తను చెన్నైలో టిసిఎస్ కంపెనీలో సాఫ్ట్వేర్ జాబ్ చేస్తున్నట్లు ఆర్థిక సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పగా సదరు ముఖేష్ కుమార్ సింగ్ ను రైల్వే హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ గూడూరు వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ మస్తానయ్య లు గూడూరు గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషను కు రాత్రి 11. 00 గంటలకు తీసుకొని వచ్చి వారి బంధువులతో మాట్లాడి వారి తమ్ముడైన మునిష్ కుమార్ సింగ్ హైదరాబాదులో ఉండగా విషయం తెలియపరచగా అతను ఈ దినం అనగా తేదీ 22. 4.2026 న గూడూరు కు రాగా అతనికి గూడూరు రైల్వే పోలీసులు అప్పగించినారు.

## డ్రగ్స్ నిర్మూలనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి






**ఏప్రిల్ 22 కుప్పం (ప్రజా ప్రతిభ)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉందని కుప్పం డి.ఎస్.పి పార్థసారథి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కుప్పం నందు ఎన్ఎస్ఎస్ మరియు వైబ్రశీట్స్ ఆఫ్ కలాం ఫౌండేషన్ కుప్పం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం శివాజీ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి పార్థసారథి మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాలకు బానిసలైతే ఉజ్వలమైన భవిష్యత్తు దూరమవుతుందని అన్నారు. వైబ్రశీట్స్ ఆఫ్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకులైన విజయ్ కలాం 1000 కిలోమీటర్ల సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా 100 మీటర్ల జాతీయ జెండాను ఊరేగించారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, గుడిపల్లి ఎస్సై శ్రీకాంత్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రదీప్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి నారాయణమూర్తి, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ శివాజీ, కుప్పం ప్రజాసేవ ఫౌండేషన్ చైర్మన్ కార్యదర్శి కె శరవణ, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నియోజకవర్గం వైస్ చైర్మన్ దేవా, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి రాజ్యలక్ష్మి, తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి పథంలో వెంకటగిరి

### - ఎమ్మెల్యే కురుగొండ్ల





**వెంకటగిరి , ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ ):**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని, ముఖ్యంగా వెంకటగిరి నియోజకవర్గం అభివృద్ధికి ఆనాటి ప్రభుత్వం తూట్లు పొడిచిందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ విమర్శించారు. రాపూరులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు కీలక అంశాలను వెల్లడించారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని, అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చేశారని ధ్వజమెత్తారు.సంక్షేమం మరియు అభివృద్ధిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని పేర్కొన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా గతంలో ఒక్క బిడ్డకే పరిమితమైన సాయాన్ని, నేడు ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ వర్తింపజేస్తున్నామని తెలిపారు. పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం కక్షపూరితంగా రద్దు చేస్తే, చంద్రబాబు మళ్లీ వాటిని ప్రారంభించి 5 రూపాయలకే భోజనం అందిస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సి. యం. ఆర్. ఎఫ్ ఫైళ్లను క్లియర్ చేస్తున్నామని, సైదాపురం, రాపూరు, కలవాయి మండలాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు సుమారు 22 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. రాపూరు చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు త్వరలోనే అనుమతులు వస్తాయని, అలాగే 679 కోట్ల రూపాయలతో ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులకు జీవో జారీ అయిందని, త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.వెంకటగిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## ఎంపీ పురందేశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన "కంబాల"










**గోకవరం ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ న్యూస్)**

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి కి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారుబుధవారం కంబాల శ్రీనివాసరావు గారు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజమహేంద్రవరంలోని ఎంపీ పురందేశ్వరి ఇంటికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

## ప్రకృతిని రక్షిద్దాం...రేపటి తరానికి ఆరోగ్యకరమైన భూమిని అందిద్దాం

### - పాటంశెట్టి సూర్యచంద్ర ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి





**గోకవరం ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ న్యూస్)**

పంచభూతాలలో ప్రధానమైనది భూమి (ధరిత్రి) అని మన జీవనాధారం మొత్తం భూమి పైనే ఆధారపడి ఉందని మనకు ఆహారాన్ని అందిస్తున్న భూమాతను మనం పరిరక్షించుకోకపోతే భవిష్యత్తులో మానవాళి మనుగడే ప్రశ్నార్థకంగా ఉంటుందని, పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యతగా భావించాలని భూమిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమేనని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రజలను కోరారు. నేడు అంతర్జాతీయ ధరిత్రి దినోత్సవం సందర్భంగా బూరుగుపూడి గ్రామంలో తమ ఇంటి వద్ద రేగుపండ్ల మొక్కను నాటారు. పురుగుమందులు,రసాయనికి ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం, గో ఆధారిత వ్యవసాయం చేస్తూ మొక్కలు నాటడం, పెంచడమే నేల తల్లికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.

## అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి




**గోకవరం ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ న్యూస్)**

గోకవరం మండలంలో అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు నియామకం కొర కొరకు దరఖాస్తుల కోరుతూ నోటిఫికేషన్ 22-04-2026 తేదీన సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం అధికారిణి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కోరుకొండ పరిధిలో దిగువ తెలిపిన గ్రామాల్లో అంగన్వాడీ హెల్పర్ పోస్ట్ నియామకం కొరకు ఈ క్రింది విధముగా ఖాళీల వివరములు తెలియజేయడమైనది. గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో 4 సెంటర్ -బీసీ. బి, గోకవరం 8 సెంటర్ - ఎస్టీ, గోకవరం 9వ సెంటర్ - ఓసి, గోపాలపురం ఎస్సీ, తంటికొండ 6 సెంటర్ - ఓసి, అచ్యుతాపురం 2 సెంటర్ - బీసీ ఏ, కృష్ణ పాలెం ఓసి, గాదేలపాలెం బిసి బి, రామన్నపాలెం ఓసి. దరఖాస్తు దారు మాత్రమే దరఖాస్తు కొరకు కోరుకొండ ఐసిడిఎస్ కార్యాలయమునకు కార్యాలయం పని దినములలో 23-04-2026 నుండి 02-05-2026 వరకు ఉదయము 10- 30 నుండి

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha News
గురువారం
23 ఏప్రిల్ 2026

## వాకాడు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఎండోమెంట్ చైర్మన్గా దువ్వూరు భార్గవరామ్

వాకాడు ఏప్రిల్ 21 ప్రజా ప్రతిభ



తిరుపతి జిల్లా వాకాడు: వాకాడులో ఉన్న కోదండరామ స్వామి, అలగనాథ స్వామి,నాగేశ్వరాలయముల గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఎండోమెంట్ చైర్మన్గా మాజీ సాగు నీటి సంఘం అధ్యక్షుడు,సర్పంచ్, టిడిపి నాయకుడు దువ్వూరు భార్గవ్ రామ్ ను వాకాడు టిడిపి పెద్దలు ఎంపిక చేసినట్లు తెలిసింది..రాష్ట్రములో కూటమి ప్రభుత్వం రాగానే వాకాడులోని గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్గా నెల్లూరు సుధాకర్ రెడ్డి నీ ఎంపిక చేస్తున్నట్లు ప్రచారం జరిగినప్పటికీ, ఆ తర్వాత యల్లంటి శివారెడ్డి పేరు వినొచ్చింది. తాజాగా ఎట్టకేలకు మాజీ సర్పంచ్ దువ్వూరు భార్గవ్ రామును ఖరారు చేసినట్లుగా విశ్వసనీయంగా తెలిసింది. దువ్వూరు భార్గవ్ రామ్ గతంలో నే దురమల్లి కుటుంబీకులకు ముఖ్యుడు, వారి ఆశీస్సులతోనే సర్పంచిగా ఎన్నికయ్యారు. టిడిపి యువ నాయకుడు, పారిశ్రామికవేత్త సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి ప్రోత్సాహముతో సైకిల్ ఎక్కారు అయన. భార్గవ్ రామ్ టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి తో సత్ సంబంధాలు కలిగి ఉన్నారు. భార్గవ్ రామ్ కు స్థానికంగా మంచి గుర్తింపు ఉంది.

## మఠం గ్రామంలో శ్రీ ప్రసన్న గంగమాంబ అమ్మవారి 20వ వార్షిక జాతర

శాంతిపురం,ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):



మండల పరిధిలోని మఠం గ్రామపంచాయతీ,మఠం గ్రామంలో నెలకొని ఉండు శ్రీ ప్రసన్న గంగమాంబ అమ్మవారి 20వ వార్షికోత్సవ జాతర స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు వైశాఖ మాసం శుక్ల పక్షం అష్టమితదుపరి నవమి,దశమి,ఏకాదశి తేదీలు 24వ తేది శుక్రవారం మొదలు 26వ తేదీ ఆదివారం వరకు శ్రీ ప్రసన్న గంగమాంబ అమ్మవారి 20వ వార్షిక మహోత్సవాలు జరుగునున్నట్లు మఠం గ్రామస్థులు తెలిపారు.ఈ వార్షికోత్సవంలో భాగంగా మొదటి రోజు శుక్రవారం ఉదయం అమ్మవారికి గణపతి పూజ,స్వస్తి పుణ్యహచవనం,చాటింపు,విజయ పతాక స్థాపనం,అంబలి పోయిట,గ్రామ బంధన హోమం,మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం రెండవ రోజు శనివారం ఉదయం నవగ్రహ హోమం,దిక్పాలక పూజ,గణపతి హోమం,గ్రామ వాస్తు హోమం,తీర్థ ప్రసాద వినియోగం,పాలాభిషేకం,మహా పూర్ణ ఆహుతి,అమ్మవారికి మహా మంగళహారతి,అష్ట బలి, అష్టదళచనం మధ్యాహ్నం అన్న ప్రసాదం,రాత్రి అగ్నిగుండం పుష్పపల్లక్కి,బాణ వేడుకలు, నయ్యాండి,పలక వాయిద్యాలు,పచ్చి గెరిగ మూడవరోజు ఆదివారం అమ్మవారికి పూజా కార్యక్రమాలు దీపారాధన, పొంగళ్ళు,రాత్రి ద్రౌపతి వస్త్రాపహరణము పౌరాణిక నాటకముతో ఈ వార్షిక మహోత్సవాలు ముగుస్తాయని గ్రామస్థులు తెలిపారు.

## నిడిగుంట నిరాడంభర హెచ్ ఎం నౌషాద్ పదవీ విరమణ



పెద్దపంజాణి ఏప్రిల్ 22(ప్రజాప్రతిభ).

జెడ్ పి హెచ్ ఎస్ నిడిగుంట స్కూలును ఈ 5 సంవత్సరాలు చూడని వారు, ఇపుడు వచ్చి చూస్తే, వారికి తెలుస్తుంది - ఈ స్కూలు రూపు రేఖలు ఎలా మారినాయి అని. ఈ స్కూలు అంత అందముగా, ఏ ప్రైవేట్ స్కూలు కూడ దీంతో పోటీపడలేని విధంగా ఉందంటే, దీనికి మూల కారణం ఈ 5 సంవత్సరాలు ప్రధాన ఉపాధ్యాయులుగా పని చేసిన ఎస్ . నౌషాద్ . ఆయన నిజాయితీ, నిబద్దత, పనితనానికి తగ్గట్టు పదవీ విరమణ చెయ్యాలి అనుకున్న ఉపాధ్యాయులకు 'నా బాధ్యత నేను చేసాను. దానికి గాను బయటి వారిని పిలచి, ఘనంగా చేసుకోవాల్సిన అర్హత, ఆశ నాకు లేదంటూ' స్కూలు లోనే విద్యార్థులతో మాత్రం నిరాడంభరముగా పదవీ విరమణ చేసుకొన్నారు. కానీ పాఠశాల నిర్వహణలో, స్వంతంగానే కిటికీలు, తలుపులు; పరిశుభ్రత విషయంలో బాత్ రూములు మరియు వాటర్ పంప్ మరమ్మతులు ఆయనే చేసి, విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఏ లోటు లేకుండా స్కూలును రాణించారు. అటువంటి ప్రధాన ఉపాధ్యాయున్ని వదలుకోవడము అందరికి బాధంగా ఉందని పలువురు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పేర్కొన్నారు.

## ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి విద్యార్దుల కోసం ఐఐటి అచీవర్స్ మెరిమనీ కార్యక్రమం




నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):

గూడూరు రెండో పట్టణ పరిధిలోనీ వీరారెడ్డిపల్లి ప్రాంతంలో ఏర్పాటై ఉన్న వీ.ఎస్సార్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో బుధవారం ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి విద్యార్దుల కోసం ఐఐటి అచీవర్స్ మెరిమనీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి తరగతిలో మూడు ర్యాంకులు సాధించిన విద్యార్దులకు నగదు బహుమతులు, పతకాలు అందించి సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల పూర్వ విద్యార్ది వెంకట క్రిష్ణ తదితరులు మాట్లాడుతూ...విద్యార్దులు అంకిత భావంతో చదవాలన్నారు.ప్రతిభ కనపరిచిన విద్యార్దులకు నగదు ప్రోత్సాహకంతో పాటు పతకాలు అందజేయడం జరిగిందని తెలిపారు.లక్ష్యం ఎంచుకుని చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బాలక్రిష్ణం రాజు, విట్రాన్ ఐఐటి ఇన్ చార్జి శ్రీహరి, అద్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయపాలెం జడ్పీ హైస్కూల్లో ఘనంగా మీర్జా సమీర్ వీడ్కోలు సభ





నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):

కావలి మండలంలోని సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన 'ఆఫీస్ సబార్డినేట్ ' గా విధులు నిర్వహిస్తున్న మీర్జా సమీర్ "టైపిస్టు" గా పదోన్నతి పొంది బోగోలు ఎం.డి.ఓ. కార్యాలయంకు బదిలీ అయిన సందర్భంగా పాఠశాల ఆవరణలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీర్జా సమీర్ పాఠశాల అభివృద్ధిలో మరియు పరిపాలనాపరమైన పనులలో అందించిన సేవలు ఎంతో విలువైనవని, అతని క్రమశిక్షణ, అంకిత భావం తోటి సిబ్బందికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా వృత్తిరీత్యా పదోన్నతి పొందడం సంతోషకరమని, సమీర్ తన కొత్త బాధ్యతల్లో కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం పదోన్నత పొంది వెళ్తున్న సమీర్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు బోధనేతర సిబ్బంది శాలువా కప్పి, పూల మాలలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. సన్మాన గ్రహీత మీర్జా సమీర్ తనకు సహకరించిన ప్రధానోపాధ్యాయులుకు, ఉపాధ్యాయులుకు మరియు సోదర బోధనేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పి. రమేష్, జి. రాములు, సి.హెచ్. చెంచయ్య, పి. సువర్ణలక్ష్మి, పి. శివరామయ్య, యు. విజయలక్ష్మి, ఎం. అరుణకుమారి, పి. ఫిరోజ్ ఖాన్, జి. అనిత, వి. సరళ, కె.వి. రత్నం, డి. సుబ్బారావు, సి.హెచ్. అన్నపూర్ణ, మధు బోధనేతర సిబ్బంది అలహరి. సాయికుమార్, ఐ. కిరణ్ కుమార్, టి.వి. రమణయ్య, బి. పద్మ పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం



నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):

భారతీయ విలువలను విద్యార్దులకు నేర్పించడంలో శ్రీ చైతన్య విద్యా సంస్దలు ఎప్పుడూ ముందుంటాయని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎజిఎం శ్రీకాంత్ తెలిపారు. గూడూరు పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాలలో విద్యార్దుల తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హ్యాపీ క్లబ్ ద్వారా తల్లిదండ్రులను ఆహ్వానించి వారి పిల్లలు నమస్కరించుకుని పాదాలు కడిగి పూజలు చేశారు.వారి ఆశీర్వచనాలు పొందారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్లు శ్రీహరి బాబు,హరి బ్రహ్మ యాదవ్, గాంధీ, ప్రైమరీ ఇన్ చార్జి చందన, ప్రీ ప్రైమరీ ఇన్ చార్జి కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):

గూడూరు రెండవ పట్టణంలోని మాలవ్య నగర్ సెంటర్లో బుధవారం స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఆ సంస్థ ట్రెజరర్ వి.పురుషోత్తం రాజు తల్లిదండ్రులైన వి.రామకృష్ణంరాజు రుక్మిణమ్మల జ్ఞాపకార్థం ఎండలు ఎక్కువగా ఉన్నందున పేదలకు పాదరక్షలు(చెప్పులు)మరియు చల్లదనం కోసం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు డి.దామోదర్ రాజు మాట్లాడుతూ... పేదలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను స్ఫూర్తి సేవా సమితి ద్వారా నిర్విరామంగా నిర్వహించడం జరుగుతుందని, ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నందున పేదలకు పాదరక్షలు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్.బాలకృష్ణం రాజు, ప్రముఖ చారిటెట్ అకౌంటెంట్ శ్రీ కంటి రామ్మోహనరావు, మండ్ల సురేష్, ఎం.లక్ష్మీనారాయణ, ఎం.వి నరసరాజు, సుధాకర్ రాజు, సురేంద్ర రాజు, పురుషోత్తం రాజు, కె.వి.కృష్ణంరాజు,కోదండపాణి, నారాయణరాజు, వెంకటరమణ రాజు,సుబ్రహ్మణ్యం రాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు మండలాల్లో పోషణ పక్వాడా కార్యక్రమం...





వెంకటగిరి, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ ):

వెంకటగిరి ఐ. సి. డ్. యస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బంగారుపేట హరిజన వాడ, డక్కిలి మండలంలో మాటుమడుగు ఎస్సి , బాలాయ పల్లి మండలంలో యాచవరం గ్రామాల్లో బుధవారం పోషణ పక్వాడా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బంగారుపేట హరిజన వాడలో జరిగిన పోషణ పక్వాడా కార్యక్రమంలో సి. డి . పి. వో శంషాద్ బేగం మాట్లాడుతూ తల్లి బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లి పలు మాత్రమే ఇవ్వాలని,తరువాత మాత్రమే అనుబంధ పోషక ఆహారం ఇవ్వాలని తెలిపారు. తల్లులకు బిడ్డల సంరక్షణ, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పౌష్టిక ఆహారంపై అవగాహనా కల్పించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ పిల్లలకు సెల్ ఫోన్లు దూరంగా ఉంచాలని, పిల్లలకు ఆహార విషయంలో జాగ్రత్తలు పాటించాలని,జంక్ ఫుడ్ ఆహారం ద్వారా కలిగే నష్టాలను వివరించడం జరిగింది. సభ్యులు ప్రతి ఒక్కరికి వి. ఓలు పోషణ విషయంలో అవగాహనా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఏ. యన్. యంలు, ఆశ లు పాల్గొన్నారు.

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల చంద్రబాబు సంతాపం

అమరావతి ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ ):

మాజీ సీఎం నాదెండ్ల భాస్కర రావు మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతాపం తెలియజేశారు. నాదెండ్ల భాస్కరరావు తనయుడు, కేబినెట్ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ముఖ్యమంత్రి ఫోన్ చేసి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి భాస్కరరావు 90 ఏళ్ల వయస్సులో మృతి చెందిన విషయం తెలిసిందే. నెల రోజులుగా హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఈరోజు తుదిశ్వాస విడిచారు. గురువారం పంజాగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 1978లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన, 1984లో నెల రోజుల పాటు ఏపీ సీఎంగా పని చేశారు.



https://prajaprathibha.com RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts


# అప్సర రుచులు ప్రారంభోత్సవంలో అన్నా కుటుంబం

- మార్కాపురంలో అప్సర రుచులు గ్రాండ్ ఓపెనింగ్







ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 22, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం పట్టణం మరో కొత్త రుచుల యుగానికి సాక్ష్యమైంది. పట్టణ హృదయంలో విహారి గ్రాండ్ ఇన్ ప్రాంగణంలో ప్రారంభమైన "అప్సర రుచులు" హోటల్ ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ప్రారంభ వేడుకకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. మంచి వాతావరణం మధ్య ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. స్థానికంగా పేరుగాంచిన వ్యాపార వేత్తలు, రాజకీయ ప్రముఖులు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని మహోత్సవంగా మార్చారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు మాజీ శాసనసభ్యుడు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయనతో పాటు దుర్గాకుమారి, యువ నాయకుడు, యూవత మెచ్చే నాయకుడు, అన్నా కృష్ణచైతన్య పాల్గొని నిర్వాహకులను అభినందించారు. తిరుపతిరెడ్డి, ఆయన తనయుడు జగదీష్ రెడ్డి నిర్వహించిన,,ఈ హోటల్ ప్రారంభం వ్యాపార రంగానికి కొత్త ఊపు తీసుకువస్తుందని అభిప్రాయం వ్యక్తమైంది. ప్రారంభోత్సవంలో ప్రత్యేక పూజలు, సందడి వాతావరణం కలిసి వేడుకను మరింత ఘనంగా మార్చాయి. అనంతరం అతిథులు హోటల్‌లో అందుబాటులో ఉన్న విభిన్న రుచులను ఆస్వాదించారు. సంప్రదాయ వంటకాల నుంచి ఆధునిక ఫుడ్ ఐటమ్స్ వరకు విస్తృతంగా అందుబాటులో ఉంచి ప్రతి వర్గం ప్రజలను ఆకట్టుకునేలా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పరిశుభ్రత, నాణ్యత, రుచుల విషయంలో రాజీ పడకుండా వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తామని వారు స్పష్టం చేశారు. ప్రారంభ దశలోనే హోటల్‌కు భారీ స్పందన రావడం విశేషం. ఈ కార్యక్రమం మొత్తం ఉత్సాహం, ఆనందం, హర్షధ్వానాలతో నిండిపోయింది. మార్కాపురం పట్టణంలో ఫుడ్ కల్చర్‌కు కొత్త రంగులు అద్దుతూ "అప్సర రుచులు" ప్రత్యేక స్థానం సంపాదించనుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇది పట్టణ ప్రజలకు ముఖ్యమైన ఫుడ్ డెస్టినేషన్‌గా మారనుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# వైయస్ జగన్ నివాసంలో వేదపండితుల ఆశీర్వచనాలు

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 22, (ప్రజా ప్రతిభ):



పులివెందులలోని వైయస్ జగన్ నివాసంలో, బుధవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కోదండ రామాలయానికి చెందిన వేదపండితులు ఆయన నివాసానికి, విచ్చేసి వేదమంత్రాల నడుమ ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. సీతారాముల కల్యాణానికి సంబంధించిన ముత్యాల తలంబ్రాలు, పవిత్ర ప్రసాదాన్ని పండితులు సమర్పించగా, వైయస్ జగన్ వినమ్రంగా స్వీకరించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేయగల శక్తి ప్రసాదించాలని కోరుతూ ఆశీస్సులు అందించారు. వేదమంత్రాల ధ్వనులతో ఆ ప్రాంగణం ఆధ్యాత్మిక కాంతిని సంతరించుకుంది. అనంతరం వేదపండితులతో వైయస్ జగన్ ఆలయాల పరిరక్షణ, ఆగమ శాస్త్రాల ప్రాముఖ్యతపై విస్తృతంగా చర్చించారు.దేవాలయాలలో నిత్య పూజలు, ఉత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించడం అత్యంత అవసరమని, అలాంటి ఆచారాలు తరతరాలకు ఆధ్యాత్మిక విలువలను అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అభిప్రాయపడ్డారు. ఆలయాల అభివృద్ధి, వేద విద్య ప్రోత్సాహం కోసం గతంలో తమ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన తెలిపారు. వేదపండితుల సేవలను గౌరవించటం, వారి జీవనోపాధి బలోపేతం చేయటం అవసరమని కూడా ఆయన పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం వైయస్ జగన్ వేదపండితులను ఆత్మీయంగా ఆహ్వానించి, వారి ఆశీర్వాదాలను గౌరవంగా స్వీకరించారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మికతను ప్రతిబింబిస్తూ సాంప్రదాయ విలువలకు ప్రాధాన్యతను మరోసారి చాటింది.

# వెంకటేశ్వరరెడ్డిని పరామర్శించిన అన్నా రాంబాబు

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):



మార్కాపురం జిల్లా, పొదిలి మండలం, మాదిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వెండిదండి వెంకటేశ్వరరెడ్డి గుండె సంబంధిత వ్యాధితో, ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అనంతరం ప్రస్తుతం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, మాదిరెడ్డిపాలెం గ్రామానికి వెళ్లి వెంకటేశ్వరరెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన విధంగా మందులు, ఆహార నియమాలు క్రమంగా పాటించాలని సూచించారు. పూర్తిగా కోలుకునే వరకు విశ్రాంతి తీసుకోవాలని, ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి వారికి మనోధైర్యం నింపారు. ఏవైనా అవసరాలు ఉన్నా తక్షణమే అందుబాటులో ఉంటానని తెలిపారు. చికిత్సకు అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు కూడా ఈ సందర్భంగా పాల్గొని వెంకటేశ్వరరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఆయనకు మంచి పేరుందని, అందరికీ సాయం చేసే వ్యక్తిగా గుర్తింపు ఉందని పేర్కొన్నారు. అన్నా రాంబాబు పరామర్శ కార్యక్రమం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజల సమస్యలు తెలుసుకోవడంలో, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించడంలో ఆయన చూపుతున్న చొరవను పలువురు అభినందించారు.

## ఐ న్యూస్ రిపోర్టర్ పాలూరి శ్రీనును పరామర్శించిన అన్నా రాంబాబు





ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 22,(ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం నియోజకవర్గంలో మానవత్వం ప్రతిఫలించిన ఘటన చోటుచేసుకుంది.పెద్దారవీడు మండలం ఎస్ కొత్తపల్లి గ్రామానికి చెందిన, ఐ న్యూస్ రిపోర్టర్ పాలూరి శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీను పరిస్థితి తెలుసుకున్న, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అన్నా రాంబాబు, వైద్యుల సూచనలు కచ్చితంగా పాటించాలని సూచించాడు. త్వరగా కోలుకుని మళ్లీ తన వృత్తిలోకి రావాలని ఆకాంక్ష వ్యక్తం చేశాడు. అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చాడు. స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రమాదానికి గురైన శ్రీను త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ప్రాంతంలో ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించే నాయకత్వం ఇదేనని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సూర్య అగ్ని సోలార్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అన్నా రాంబాబు




ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 22,(ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, పొదిలి పట్టణంలో సూర్య అగ్ని సోలార్ సంస్థ నూతనంగా ప్రారంభమైంది. స్థానిక వ్యాపారవేత్త దుగ్గెంపుడి శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేసిన, ఈ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.కార్యక్రమానికి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ, పునర్వినియోగ శక్తి రంగం భవిష్యత్తుకు ఎంతో అవసరమని అన్నారు. సౌరశక్తి వినియోగం పెరగడం వల్ల విద్యుత్ ఖర్చులు తగ్గడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా సౌరశక్తి వినియోగాన్ని విస్తరించాలని సూచించారు.సంస్థ ప్రారంభం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యాపారవేత్తలు కొత్త రంగాల్లో ముందుకు రావడం అభినందనీయం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోర్నాల - శ్రీశైలం ఘాట్ రోడ్డుపై పెను ప్రమాదం తప్పింది





మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 22, (ప్రజా ప్రతిభ):

దోర్నాల -- శ్రీశైలం ఘాట్ రోడ్డు పై భారీ ప్రమాదం తృటిలో తప్పింది. ఎదురుగా వేగంగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయిన ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. అదృష్టవశాత్తు బస్సులో ఉన్న ప్రయాణికులందరూ ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. వివరాల ప్రకారం, శ్రీశైలం నుంచి మార్కాపురం వైపు 30 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఆర్టీసీ బస్సు దోర్నాల మండలం తుమ్మల బైలు -- చిన్నారుట్ల మధ్య ప్రాంతానికి చేరుకున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎదురుగా వేగంగా వచ్చిన వాహనాన్ని తప్పించేందుకు డ్రైవర్ ప్రయత్నించగా, బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న ఇనుప రైలింగ్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ సంఘటనతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అయితే, ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ప్రయాణికులను ఇతర బస్సుల ద్వారా గమ్యస్థానాలకు తరలించారు. ఇదే సమయంలో ప్రమాదానికి గురైన బస్సు వెనకాల వస్తున్న శ్రీశైలం -- విజయవాడ ఇంద్ర ఆర్టీసీ బస్సు కూడా ప్రమాదానికి తృటిలో తప్పింది. ఆ బస్సు అదుపు తప్పి రోడ్డు మార్జిన్‌లోకి దిగి నిలిచింది. అందులోని ప్రయాణికులూ సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## చీమకుర్తి నగరేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా కలశాల ప్రతిష్ట పూజలు

**- జిల్లా పరిషత్ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ,,**

**దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి.**





ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 22, (ప్రజా ప్రతిభ):

ప్రకాశం జిల్లా, చీమకుర్తి పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయంలో కలశాల ప్రతిష్ట పూజా కార్యక్రమం, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కలశాల ప్రతిష్ట కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం నుంచే పూజలు ప్రారంభమై, యజ్ఞశాల కార్యక్రమాలు, హోమాలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయానికి ప్రత్యేక అలంకరణలు చేయడం జరిగింది. కార్యక్రమానికి హాజరైన నాయకులు స్వామి వారి ఆశీస్సులు తీసుకుని ప్రజల సుఖశాంతి కోసం ప్రార్థించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. భక్తులకు సౌకర్యాలు మెరుగుపర్చడం కోసం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పరిసర ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.

## జన గణనకు సన్నాహాలు పూర్తి

**మూడో బ్యాచ్ ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ**



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 22,(ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, మార్కాపురం మండలం పరిధిలో మే 1 నుండి ప్రారంభమయ్యే జన గణన కార్యక్రమం నేపథ్యంలో,అధికారులు సన్నాహాలను వేగవంతం చేశారు. ఈ క్రమంలో మూడో బ్యాచ్‌కు చెందిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో భాగంగా తహసీల్దార్ కె. చిరంజీవి జన గణన ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. గృహాల వివరాల సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచార నమోదు విధానం, ఆన్‌లైన్ వ్యవస్థ వినియోగం వంటి అంశాలను వివరించారు.ప్రతి ఇంటికి చేరుకుని ఖచ్చితమైన సమాచారం సేకరించడం ఎంతో కీలకమని స్పష్టం చేశారు.స్వీయ గణన విధానంపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రజలు తాము స్వయంగా వివరాలు నమోదు చేసుకునే విధానం సులభతరం చేయబడిందని తెలిపారు. దీనివల్ల సమయం ఆదా అవడంతో పాటు పొరపాట్లు తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఖచ్చితత్వంతో గణన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి సమాచారం భవిష్యత్ ప్రణాళికలకు కీలకమని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు ఇచ్చిన సూచనలను కచ్చితంగా అమలు చేస్తామని ఎన్యూమరేటర్లు తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 22,(ప్రజా ప్రతిభ ):



మార్కాపురం జిల్లా, కేంద్రంలో బుధవారం కీలక పరిపాలనా పరిణామం చోటుచేసుకుంది. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ యం. విజయ సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం జిల్లాలో శాంతిభద్రతలు, పరిపాలన వ్యవస్థలో సమన్వయం వంటి అంశాలకు ప్రాధాన్యతను సంతరించుకుంది.సమావేశంలో ప్రధానంగా జిల్లాలో చట్టసంరక్షణ పరిస్థితులు, పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలు, ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చాయి. అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు పోలీస్ శాఖ సహకారం, పరిపాలక యంత్రాంగంతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఇద్దరూ ప్రస్తావించారు. ప్రత్యేకంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో శాంతి భద్రతల నిర్వహణలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, సామాజిక సమస్యలపై స్పందన, ప్రజలతో అనుసంధానం పెంపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. జిల్లాలో ప్రజలకు మరింత భద్రతాభావం కల్పించే దిశగా పరస్పర సహకారంతో పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిసింది.ఈ సందర్భంగా జిల్లాలోని ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా సమీక్ష జరిపినట్లు తెలుస్తోంది. పరిపాలన, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేస్తే జిల్లాలో శాంతి భద్రతలు మరింత పటిష్టం అవుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశం జిల్లాలో పరిపాలనా యంత్రాంగం, పోలీస్ శాఖల మధ్య సమన్వయానికి నూతన దిశను చూపినట్లు భావిస్తున్నారు.

## గాయపడ్డ యువకుడిని పరామర్శించిన దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి



ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 22,(ప్రజా ప్రతిభ):

ప్రకాశం జిల్లా, ముండ్లమూరు మండలం, కమ్మవారిపాలెం గ్రామంలో జరిగిన ప్రమాద ఘటన స్థానికులను కలవరపరిచింది. గ్రామానికి చెందిన పడిగపాటి వెంకటరెడ్డి కరెంట్ స్తంభంపై పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు స్పందించి అతడిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కమ్మవారిపాలెం గ్రామానికి చేరుకుని గాయపడిన వెంకటరెడ్డిని పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రమాదం ఎలా జరిగిందో వివరాలు అడిగి తెలుసుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామంలో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## త్రిపురాంతకంలో జాన్ శామ్యూల్ పదవీ విరమణ సన్మానం

**కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్**





యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, ఏప్రిల్ 23,(ప్రజా ప్రతిభ).

యర్రగొండపాలెం నియోజకవర్గం త్రిపురాంతకం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు మార్కాపురపు జాన్ సామ్యూల్ పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి సామ్యూల్ జవహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ జాన్ శామ్యూల్ తమ సేవా కాలంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ క్రమశిక్షణ, విలువలను బోధించిన ఆదర్శ గురువని కొనియాడారు. పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు ఇది ఒక కొత్త ఆరంభమని ఆయన పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది కేవలం ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, అయితే సమాజ సేవకు అది ఒక కొత్త ఆరంభమని పేర్కొన్నారు. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ సభ్యులు పాకనాటి గౌతమ్ రాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు త్రిపురాంతకం మండలానికి చెందిన నాయకులు కూడా హాజరయ్యారు.

## మైనర్లు డ్రైవింగ్ చేస్తే జైలుకే

**- పొదిలి సి.ఐ రాజేష్ కుమార్ హెచ్చరిక**

మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)

మైనర్లకు వాహనాలు ఇచ్చిన ,వాహనాలు నడిపిన కఠిన చర్యలుంటాయని పొదిలి సి.ఐ రాజేష్ కుమార్ హెచ్చరించారు.వేసవి సెలవుల్లో సరదాకోసం మైనర్లకు వాహనం ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపట్టవద్దని సూచించారు.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యజమానులు,తల్లిదండ్రులపై చట్టరిత్యా కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ట్రాఫిక్ నియమనిబందనలు ప్రతి ఒక్కరు పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు.పిల్లల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని మైనర్లకు ఎట్టి పరిస్థితులలో వాహనాలు ఇవ్వారాదని తెలిపారు.రొడ్డుప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కొరారు.



# మార్కాపురంలో భూకబ్జాల కలకలం..

## - తక్షణ చర్యలు తీసుకోవాలంటూ డా. షేక్ మహబూబ్ వలి డిమాండ్

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 22,(ప్రజా ప్రతిభ ):

మార్కాపురం పట్టణం, పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న భూకబ్జాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఛైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆస్తులను రక్షించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మాట్లాడుతూ, ఇటీవల రోజులుగా మార్కాపురం జిల్లా కేంద్రం పరిధిలో భూకబ్జాల ఘటనలు పెరిగిపోతున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో అభివృద్ధి జరుగుతుందని నమ్మి, పేదలు, మధ్యతరగతి కుటుంబాలు తమ వద్ద ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి, వడ్డీలకు అప్పులు తీసుకొని, పెన్షన్ ఖాతాలపై రుణాలు పొందుతూ పట్టణ సమీప ప్రాంతాల్లో స్థలాలు కొనుగోలు చేశారని వివరించారు. అయితే ప్రస్తుతం కొంతమంది అక్రమంగా జేసీబీలు, డోజర్ల సహాయంతో ఆ స్థలాలను చదును చేస్తూ, హద్దు రాళ్లను తొలగించి కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.జిల్లా సాధన కోసం ప్రజలు ఎంతోకాలం పోరాటం చేసిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, జిల్లా ఏర్పడిన తర్వాత పరిస్థితులు మెరుగుపడాల్సింది పోయి, భూకబ్జాలు పెరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మార్కాపురంలో స్థలాలు కొనుగోలు చేయాలంటే ఇతర ప్రాంతాల ప్రజలు కూడా భయపడే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. జిల్లా ఏర్పాటుతో లాభం ప్రజలకు కాకుండా భూకబ్జాదారులకు మాత్రమే దక్కుతుందా అని ప్రశ్నించారు.భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల ఆస్తులను



రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవడం తమ బాధ్యత అని తెలిపారు.భూకబ్జాలకు గురైన బాధితుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైతే శాంతియుతంగా నిరసనలు చేపట్టడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. మార్కాపురం ప్రాంతంలో చట్ట పరిపాలన బలపడేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు.

# మలుపుల వద్ద కన్వెక్స్ మిర్రర్లు ఏర్పాటు..

## - రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసుల కీలక చర్యలు..

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 22,(ప్రజా ప్రతిభ ):

మార్కాపురం జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీసు శాఖ మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు ప్రారంభించింది. ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్న మలుపులు, జంక్షన్ల వద్ద కన్వెక్స్ మిర్రర్లను ఏర్పాటు చేస్తూ రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయవరం వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం నేపథ్యంలో, అక్కడి పరిస్థితులను పరిశీలించిన జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో బుధవారం కన్వెక్స్ మిర్రర్లు ఏర్పాటు చేశారు. మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించేలా ఈ దర్పణాలను అమర్చడం వల్ల ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా దర్పణాల అమరికను పరిశీలించి, వాటి ఎత్తు, కోణం, స్థానం వంటి సాంకేతిక అంశాలను సమీక్షించారు. దృష్టి లోపం ఉన్న మలుపులు, టి జంక్షన్లు, వై జంక్షన్లు, యు టర్న్ ప్రాంతాలను గుర్తించి, అన్ని ప్రమాద ప్రదేశాల్లో ఇలాంటి దర్పణాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇటీవల బస్సు ప్రమాదం జరిగిన రాయవరం శివారు ప్రాంతంలో ప్రత్యేకంగా కన్వెక్స్ మిర్రర్లను ఏర్పాటు చేసి, వాటి పనితీరును పరిశీలించారు. అదనంగా హెచ్చరిక బోర్డులు, ప్రతిబింబించే స్ట్రిప్స్, వేగ పరిమితి సూచనలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు.కన్వెక్స్ మిర్రర్ల వల్ల వాహనదారులు ముందుగానే ఎదురుగా వచ్చే వాహనాలను గమనించి వేగాన్ని నియంత్రించుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి సమయం, వర్షాకాలంలో వీటి ప్రాముఖ్యత మరింత పెరుగుతుందని



అన్నారు.హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, వేగ పరిమితులను పాటించడం తప్పనిసరి అని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా తగ్గించవచ్చని చెప్పారు. జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న ఈ చర్యలకు ప్రజల సహకారం అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. వాహనదారులు మలుపుల వద్ద జాగ్రత్తగా నడపడం, వేగ నియంత్రణ పాటించడం, రోడ్డు పరిస్థితులను గమనించడం వంటి అంశాలను తప్పనిసరిగా అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగరాజు, వివిధ సర్కిళ్ల సీఐలు, ఎస్సైలు, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు నీటి సమస్య పరిష్కారం

## - ప్రజా ప్రతిభ లో ఈనెల 19న మంచినీళ్ల మడ్డినీలా పొదిలిలో తాగునీటి కష్టాలు ప్రచురితం

## - విద్యుత్, మున్సిపల్ అధికారుల సమన్వయంతో సమస్యకు చెక్







ప్రజా ప్రతిభ

### మంచినీళ్లా.. మడ్డినీళ్లా?

### పొదిలిలో తాగునీటి కష్టాలు

- 15 రోజులుగా చుక్క నీరు లేక

ప్రజల విలవిల.. తీరా వస్తే మురికి కూపం!

మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 19( ప్రజా ప్రతిభ)

మార్కాపురం జిల్లా పొదిలి పట్టణంలోని పలు వీధుల్లో తాగునీటి సమస్య జటిలమవుతోంది. ముఖ్యంగా తహసీల్దార్ కార్యాలయం వీధి, తూర్పు పాలెం వీధుల్లో గత 15 రోజులకు పైగా సాగర్ నీరు రాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చాలా కాలం నిరీక్షించిన తర్వాత సోమవారం కొళాయిల ద్వారా నీరు వచ్చినప్పటికీ, అవి తాగడానికి ఏమాత్రం పనికిరాకుండా ఉన్నాయి. నీరంతా మట్టితో, మడ్డిగా రావడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. "రాక రాక నీళ్లు వస్తే.. ఇవి మంచినీళ్లా లేక మడ్డి నీళ్లా?" అంటూ స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తరచూ అంతరాయాలు కలగడం, అడపాదడపా నీళ్లు వదిలినా అవి వాడుకోవడానికి కూడా వీల్లేనంత అపరిశుభ్రంగా ఉండటంతో ప్రజలు నీటిని పట్టుకోలేక వదిలేస్తున్నారు. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి దుస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.15 రోజులుగా నీరు లేక ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నాం. తీరా పైపుల్లో నీరు వస్తే అంతా బురదమయంగా ఉంది. ఈ నీరు తాగి రోగాల బారిన పడాలా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో తాగునీటి సరఫరాపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, తక్షణమే స్వచ్ఛమైన మంచినీటిని సరఫరా చేసి తమ దాహార్తిని తీర్చాలని ఆయా వీధుల ప్రజలు కోరుతున్నారు.

20 Apr 2026 - Praja Prathibha - Page 6
Source: https://www.prajaprathibha.in/clip/139575

మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 22 ( ప్రజా ప్రతిభ)

మార్కాపురంజిల్లా పొదిలి పట్టణంలోని స్థానిక తహసీల్దారు కార్యాలయం వీది,తూర్పు పాలెంలో గత 20 రొజులకు పైగా సాగర్ నీరు రాక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సబ్ రిజిస్టర్ కార్యాలయ విధిలో సాగర్ పైప్ లైన్ పై విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయటంతో పైప్ లైన్ డ్యామేజి అయ్యి నీరు నిలిచి అపరిశుభ్రంగా మంచినీరు రావడంతో ప్రజలు నీటిని వదిలేశారు. ప్రజా ప్రతిభ లో ఈ నెల 19 న మంచినీళ్ళ మడ్డినీలా వదులులో తాగునీటి కష్టాలు కధనం రావడంతో విద్యుత్,మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే మరమ్మత్తులు నిర్వహించి మంచినీటిని ఈ రొజు వదిలారు.మరమ్మత్తులు నిర్వహించే టప్పుడు ఎక్కువుగా మట్టి పైపులలో నిలిచి పొవడంతో కొంత అసౌకర్యంగా ఉన్న కొద్దిసేపు ఆగి నీటిని పట్టుకుంటే మంచినీరు వస్తుందని గతంలో వదిలే నిర్ణిత సమయం కంటే ఎక్కువ సమయం నీరు వదలున్నట్లు మున్సిపల్ ఎ.ఇ తెలిపారు.ఎట్టకేలకు ప్రజా సమస్య తీరి నీరు మళ్ళీ పునః ప్రారంభం కావడం చాల సంతోషంగా ఉందని విద్యుత్,మున్సిపల్ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## పెండింగ్ కేసుల పరిష్కారం, మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, పోలీసు వ్యవస్థలో నేరాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్న సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం అందేలా చూడాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలను అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలన్నారు. మహిళలకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో నిర్లక్ష్యం అసలు సహించబోమని స్పష్టం చేశారు.నాన్‌బెయిలబుల్ వారెంట్లు ఉన్న నిందితులను వెంటనే అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచాలని ఆదేశించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకుని రికవరీ శాతాన్ని పెంచాలని సూచించారు. దొంగతనాలు, దోపిడీల నియంత్రణ కోసం విజిబుల్ పోలీసింగ్, నైట్ బీట్స్ బలోపేతం చేయాలని, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని చెప్పారు.వేసవి సెలవుల నేపథ్యంలో మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టాలని, ఈత రాని వారు చెరువులు, కుంటలు, వాగుల్లోకి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల తగ్గింపే లక్ష్యంగా మలుపులు, జంక్షన్లు, యూ టర్న్‌లు వంటి ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు, కుంభాకార దర్పణాలు, ప్రతిబింబించే స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేగ పరిమితి నియమాలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పబ్లిక్ అడ్రస్సింగ్ వ్యవస్థ ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని చెప్పారు.జిల్లాలో చెడునడతగల వ్యక్తులు, పాతముద్దాయిలపై నిఘా పెంచాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ బలోపేతం చేయాలని సూచించారు. పేకాట, మట్కా, గంజాయి, కోడి పందాలు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టాలని స్పష్టం చేశారు. గ్రామాల సందర్శనలు చేసి గొడవలకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల అనర్థాలు, రోడ్డు భద్రత, కొత్త చట్టాలు, బాల్య వివాహాలు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి వాటి ఏర్పాటు పెంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో డీఎస్పీ నాగరాజు, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, వివిధ సర్కిళ్ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండలంలో ఎస్సీ కమిషన్ పర్యటన





యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, ఏప్రిల్ 22,(ప్రజా ప్రతిభ).

మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండలం అమానిగుడిపాడు గ్రామంలో దళితుల స్మశాన వాటికను అగ్రవర్ణాలు ఆక్రమించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ బృందం గ్రామాన్ని సందర్శించింది.ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్, కమిషన్ సభ్యుడు డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజు తదితరులు స్మశాన వాటికను పరిశీలించారు. బాధితుల ఫిర్యాదులను స్వీకరించిన కమిషన్ సభ్యులు సమస్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా స్మశాన వాటికను పరిశీలించిన కమిషన్ సభ్యులు బాధితుల సమస్యలను వినిపించుకున్నారు. ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.దళితుల హక్కుల పరిరక్షణలో భాగంగా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# రైతు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

- ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి,,బూచేపల్లి..





ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 22,(ప్రజా ప్రతిభ ):

ప్రకాశం జిల్లాలో రైతులు పండించిన మొక్కజొన్న, శనగ, పొగాకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరుతూ దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రకాశం జిల్లాలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో పండించిన మొక్కజొన్న, శనగ, పొగాకు పంటలకు మార్కెట్లో సరైన ధరలు లేక రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. రైతులు పెట్టుబడులు పెట్టి పండించిన పంటలకు కనీస మద్దతు ధర కూడా లభించకపోవడం ఆందోళనకరమని అన్నారు. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఎరువులు, విత్తనాలు, కూలి ఖర్చులు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు అధిక వ్యయం చేసి పంటలు పండిస్తున్నారని, అయితే మార్కెట్లో మధ్యవర్తుల చేతిలో రైతులు దోపిడీకి గురవుతున్నారని విమర్శించారు. రైతులకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని పంటలను నేరుగా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ, రైతు బతికితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని అన్నారు. ప్రస్తుతం రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల బారిన పడుతున్నారని తెలిపారు. రైతుల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ, రైతులకు కనీస మద్దతు ధర అమలు చేయడమే కాకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలను ప్రభుత్వమే సేకరించాలని అన్నారు. రైతులకు సమయానికి చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ ఇద్దరూ కలసి కలెక్టర్ దృష్టికి రైతుల సమస్యలను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా స్థాయిలో నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఇంచార్జ్ చుండూరు రవి, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మారెళ్ల బంగారు బాబు, నాగులుప్పలపాడు మండల పార్టీ అధ్యక్షుడు పోలవరపు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. వారు కూడా మాట్లాడుతూ రైతులకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని కోరారు. పలువురు రైతులు ఈ సందర్భంగా తమ సమస్యలను నాయకులకు వివరించారు. పంటలకు ధరలు లేక నష్టపోతున్నామని, అప్పులు తీర్చలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలను కొనుగోలు చేసి తమకు ఉపశమనం కల్పించాలని రైతులు కోరారు.మొత్తంగా రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి, గిట్టుబాటు ధరలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని వారు స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

- మార్కాపురం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు






మార్కాపురం జిల్లా ప్రతినిధి, కొంగ్రు వెంకటేశ్వర్లు ఏప్రిల్ 22( ప్రజా ప్రతిభ)

రోడ్డు ప్రమాదాల నివారణకు మార్కాపురం జిల్లా పోలీస్ యంత్రాంగం నడుం బిగించింది. జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ బుధవారం కె.కె. మిట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డిపల్లి సమీప నేషనల్ హైవేను స్వయంగా సందర్శించి, భద్రతా చర్యలను పర్యవేక్షించారు.నాగిరెడ్డిపల్లి గ్రామం వద్ద ఉన్న ప్రమాదకర మలుపును పరిశీలించిన ఎస్పీ గారు, వాహనదారుల రక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టారు. మలుపుల వద్ద ఉన్న భారీ గేట్లకు రేడియం స్టిక్కర్లు వేయించారు. ఇవి రాత్రి వేళల్లో వాహనదారులకు హెచ్చరికగా నిలుస్తాయి. ఎదురుగా వచ్చే వాహనాలను స్పష్టంగా గుర్తించేందుకు వీలుగా మలుపుల వద్ద కాన్వెక్స్ మిర్రర్లను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తు హెచ్చరిక బోర్డులు, రాత్రి వేళల్లో తగిన వెలుతురు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని తెలిపారు.ఈ పర్యటనలో ఎస్బి ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, పొదిలి సిఐ రాజేష్ కుమార్, కె.కె మిట్ల ఎస్సై శ్రీకాంత్, నేషనల్ హైవే ప్రతినిధి అవినాష్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### నాదెండ్ల భాస్కరరావు మరణం

# రాష్ట్రానికి తీరని లోటు : జగన్



అమరావతి ఏప్రిల్ 22( ప్రజా ప్రతిభ)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు ఈ రోజు కన్నుమూసిన సంగతి తెలిసిందే. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతి పట్ల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.వైసీపీ అధినేత జగన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఏపీ రాజకీయాల్లో నాదెండ్ల భాస్కరరావు విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ప్రజాసేవలో ఆయన నిబద్ధత, రాజకీయ అనుభవం తరతరాలకు ఆదర్శమని చెప్పారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.

# జంక్ ఫుడ్ వద్దు.. పోషకాహారమే ముద్దు

- సి.డి.పి.ఒ సుధామారుతి





మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొంగ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 22( ప్రజా ప్రతిభ)

కొనకనమిట్ల మండలం చిన్నారికట్ల అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పఖ్వాడ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సుధామారుతి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల ఆరోగ్యం, పెంపకంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సుధామారుతి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో పిల్లలు జంక్ ఫుడ్‌కు అలవాటు పడటం వల్ల ఎదుగుదల లోపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, పప్పు దినుసులతో కూడిన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని సూచించారు.కేవలం ఆహారం మాత్రమే కాకుండా, పిల్లల మానసిక వికాసం కోసం తల్లిదండ్రులు ప్రతిరోజూ కొంత సమయం కేటాయించాలని, వారితో కలిసి ఆటలు ఆడుతూ ఆత్మీయంగా గడపాలని కోరారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సంద ర్భంగా పిల్లలకు విద్యారంభ సర్టిఫికెట్లు అందజేస్తూ, వారి పై చదువులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రసన్న, స్కూలు హెచ్‌ఎం సుజాత, అమిత, ఎం. ఎల్. హెచ్ శ్రావణి ,అంగన్‌వాడీ కార్యకర్తలు సావిత్రి, కుమారి, లక్ష్మి, సరస్వతి,ఆయాలు, గర్భిణీలు మరియు అధిక సంఖ్యలో తల్లులు పాల్గొన్నారు. చిన్నారుల ఆటపాటలు సందడిని నింపాయి

# చంద్రబాబు రేవంత్ రెడ్డి మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయి : కాకాణి




అమరావతి ఏప్రిల్ 22( ప్రజా ప్రతిభ)

రాయలసీమ నీటి హక్కుల కోసం వైసీపీ పోరాటానికి సిద్ధమవుతోందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన రాజకీయ స్వార్థం కోసం సీమ ప్రాజెక్టులను గాలికి వదిలేశారని ఆయన మండిపడ్డారు. మాజీ ముఖ్య మంత్రి జగన్ ముందుచూపుతో చేపట్టిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చంద్రబాబు అడ్డుకున్నారని, దీనివల్ల సీమ రైతులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయని, అందుకే రాష్ట్ర ప్రయోజనాల విషయంలో బాబు మెతక వైఖరి అవలంబిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల పేరు చెప్పుకుని 'నీరు-చెట్టు' పథకం ద్వారా గతంలో టీడీపీ నేతలు దోచుకు న్నారని, ఇప్పుడూ అదే బాటలో సాగుతున్నారని విమర్శించారు. రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పే చంద్రబాబు మె డలు వంచి ప్రాజెక్టులను సాధించుకుందామని,అందుకు రైతులందరూసిద్ధంకావాలని పిలుపునిచ్చారు.

## మారనున్న ఆటోడెబిట్ రూల్స్..

**ఆర్బీఐ కీలక ఆదేశాలు.. కొత్త రూల్స్ ఇవే**




**న్యూఢిల్లీ:** ఆటోడెబిట్ విషయంలో ఇకపై కొత్త రూల్స్ అమలుకానున్నాయి. 'డిజిటల్ పేమెంట్స్, ఈ మ్యాండేట్ ఫ్రేమ్‌వర్క్, 2026'లో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కొత్త రూల్స్‌ను అమలుచేయబోతుంది. ఈ రూల్స్ కోట్లాది మంది భారతీయ వినియోగదారులకు మేలు చేస్తాయని ఆర్బీఐ భావిస్తోంది. ఈఎంఐలు, సబ్‌స్క్రిప్షన్స్, బిల్స్ వంటి వాటి విషయంలో నెలనెలా డెబిట్ అయ్యే నగదు విషయంలో కొత్త నిబంధనలు వర్తిస్తాయి. త్వరలో అమలు కాబోయే కొత్త రూల్స్ ఇవి. ఇకపై ప్రతి బ్యాంకు లేదా సంస్థ ఆటో డెబిట్‌కు కనీసం 24 గంటల ముందు అలర్ట్ ఇవ్వాలి. అందులోనూ కంపెనీ పేరు, అమౌంట్ వివరాలు, తేదీ, ఇతర కీలక సమాచారం తప్పనిసరిగా ఉండాలి. దీనివల్ల వినియోగదారులు అనవసరమైన ఆటో డెబిట్స్‌ను అడ్డుకునే వీలుంటుంది. రూ. 15,000 లేదా ఆలోపు ఆటో డెబిట్ చెల్లింపులకు ఓటీపీ అవసరం లేదు. అలాగే, ఇన్సురెన్స్ ప్రీమియమ్స్, మ్యూచువల్ ఫండ్స్, క్రెడిట్ కార్డ్ బిల్స్ వంటి వాటికి ఈ పరిమితి రూ. 1 లక్ష. ఇకపై యూజర్లు తమ పేమెంట్లను నచ్చినప్పుడు మార్చుకోవడం, రద్దు చేసుకోవడం చేయొచ్చు. ఈ విషయంలో వినియోగదారుడికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. కొత్త డెబిట్ లేదా క్రెడిట్ కార్డు మార్చుకున్న తర్వాత వాటికి తిరిగి ఆటో పేమెంట్స్ సెటప్ చేసుకోవాల్సిన అవసరం లేదు. గతంలో పాత కార్డుకు లింకై ఉన్న పేమెంట్స్.. ఆటోమేటిగ్గా కొత్తవాటికి బదిలీ అవుతాయి. క్రెడిట్, డెబిట్ కార్డులు, యూపీఐ ఉపయోగించి చేసే ఓటీటీ సబ్‌స్క్రిప్షన్స్, ఇన్స్యూరెన్స్ ప్రీమియంలు, ఎలక్ట్రిసిటీ బిల్లులు, వాటర్ బిల్లులు, ఈఎంఐలు, ఇతర చెల్లింపులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. అయితే, ఫాస్టాగ్, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డుల వంటి వాటికి ఈ నిబంధనలు వర్తించవు.

## ఇరాన్-అమెరికా చర్చలపై సందిగ్ధం..

**భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు**




**ముంబై:** భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఇరాన్ తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. శాంతి చర్చల అంశం ఇంకా కొలిక్కి రాకపోవడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికితోడు గరిష్ఠ స్థాయిలో క్రూడాయిల్ ధరలు కొనసాగుతుండటం, ఇటీవల లాభాల నేపథ్యంలో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వంటివి కూడా ప్రభావం చూపాయి.

ముఖ్యంగా ఐటీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేసింది. దాంతో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 24,400 దిగువకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 79,019.34 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల బాటలోనే పయనించింది. ఇంట్రాడేలో 78,442.30 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 756.84 పాయింట్ల నష్టంతో 78,516.49 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 198.50 పాయింట్ల నష్టంతో 24,378.10 వద్ద ముగిసింది.

డాలరుతో రూపాయి మారకం విలువ 37 పైసలు క్షీణించి 93.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 10 శాతం మేర నష్టపోయింది. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టీసీఎస్, టెక్ మహీంద్రా స్టాక్స్ కూడా నష్టాలు చవిచూశాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ, ఎటర్నల్, ట్రెంట్, అల్ట్రాటెక్ సిమెంట్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 99 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4,754 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## గృహ విక్రయాలపై ఐటీ రంగం ఎఫెక్ట్..



**న్యూఢిల్లీ:** కృత్రిమ మేధ అన్ని రంగాలకు వేగంగా విస్తరిస్తుండటంతో అంతర్జాతీయంగా పలు కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ రంగానికి చెందిన వారిపై ఈ ఎఫెక్ట్ ఎక్కువగా ఉంటోంది. ఇంకోపక్క ఐటీ నియామకాల్లో మందగమనమూ కొనసాగుతోంది. ఇవన్నీ భారత్‌లో గృహ విక్రయాలపై ప్రభావం చూపిస్తున్నాయి. దాంతో ఇళ్లు కొనుగోలు చేసేవారు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఐటీ హబ్‌లుగా పేరున్న హైదరాబాద్, బెంగళూరు, పుణెలో ఈ ప్రభావం ఉందని నైట్ ఫ్రాంక్ ఇండియా తాజాగా గణాంకాలను వెల్లడించింది.

2026 మొదటి త్రైమాసికం (గతేడాది ఇదే సమయంతో పోలిస్తే)లో ప్రధాన ఎనిమిది నగరాల్లో అమ్మకాలు నాలుగు శాతం తగ్గాయి. కొత్తగా నిర్మాణం పూర్తయిన ఇళ్ల అమ్మకాలు రెండు శాతం తగ్గి, 94,855కి చేరాయి. కొవిడ్ మహమ్మారి తర్వాత పుంజుకున్న ఈ రంగం మళ్లీ ఇప్పుడు మందగమనాన్ని చూస్తోందని ఈ గణాంకాలను బట్టి తెలుస్తోంది. నేషనల్ క్యాపిటల్ రీజియన్, పుణెలో మార్కెట్ మరీ బలహీనంగా ఉంది. ఐటీ ఉద్యోగాల్లో కోతలు, నియామకాల్లో అనిశ్చితి, ఆ ఆర్థిక భారాన్ని భరించగలమో లేదోనన్న ఆందోళన, అంతర్జాతీయ పరిణామాలు కొనుగోలుదారుల సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలను ఈ అంశాలు ప్రధానంగా ప్రభావితం చేస్తున్నాయని నైట్ ఫ్రాంక్ ఇండియా లెక్కలు వెల్లడిస్తున్నాయి. వరుసగా ఐదేళ్ల వృద్ధి తర్వాత ఇలాంటి అనూహ్య పరిణామాలు అనివార్యమేనని ఆ సంస్థ నేషనల్ డైరెక్టర్ అంకితా సూద్ పేర్కొన్నారు. పరిమాణం పరంగా చూసుకుంటే తక్కువే అయినా.. విలువ పరంగా పెరుగుదల ఉందని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. లావాదేవీల విలువ ప్రతి ఏడాది ఐదు నుంచి ఆరు శాతం పెరుగుతోందని గుర్తుచేశాయి.

# లక్నోపై రాజస్థాన్ ఘన విజయం..

**పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి 'రాయల్స్'**

**సొంత మైదానంలో 40 పరుగుల తేడాతో ఓడిపోయిన లక్నో**

**తొలుత బ్యాటింగ్ చేసి 159 పరుగులు చేసిన రాజస్థాన్**

**119 పరుగులకే కుప్పకూలిన లక్నో సూపర్ జెయింట్స్**



**లక్నో:** రాజస్థాన్ రాయల్స్ చేతిలో లక్నో సూపర్ జెయింట్స్ తన సొంత మైదానంలో ఓటమి చవిచూసింది. ఐపీఎల్ 2026లో భాగంగా లక్నోలోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి ఏకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 40 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.

రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేయగా, 160 పరుగుల లక్ష్యంతో క్రీజులోకి దిగిన లక్నో 18 ఓవర్లలో 119 పరుగులకే ఆలౌట్ అయింది. లక్నో



చివరలో 15 పరుగుల తేడాలో ఐదు వికెట్లను కోల్పోయింది.

లక్నో సూపర్ జెయింట్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 159 పరుగులు చేసింది. చివరి ఓవర్‌లో లక్నో బౌలర్ మయాంక్ అగర్వాల్ ఏకంగా 20 పరుగులు ఇచ్చాడు. దీనితో రాజస్థాన్ స్కోర్ 150 దాటింది.

ప్రారంభంలో దూకుడు మీదున్న జైశ్వాల్‌ను మహమ్మద్ షమీ పెవిలియన్‌కు పంపించాడు. మూడో ఓవర్ వేసిన షమీ వరుస బంతుల్లో జైశ్వాల్, ధ్రువ్ జురెల్‌లను ఔట్ చేశాడు. దీంతో రాజస్థాన్ ఆట నెమ్మదించింది. షమీ, ప్రిన్స్ యాదవ్, మోహ్సిన్ ఖాన్ తలా రెండు వికెట్లు తీశారు. రాజస్థాన్ ఆటగాళ్లలో రవీంద్ర జడెజా (43), జైస్వాల్ (22), హెట్మెయర్ (22) శివమ్ దుబే (19) పరుగులు చేశారు.

ఆ తర్వాత ఛేదన ప్రారంభించిన లక్నో మొదటి రెండు ఓవర్లలోనే కీలక రెండు వికెట్లను కోల్పోయింది. నాంద్రే బర్గర్ బౌలింగ్‌లో రిషబ్ పంత్ డకౌట్‌గా వెనుదిరిగాడు. లక్నో ఆటగాళ్లలో మిచెల్ మార్ష్ 41 బంతుల్లో 55 పరుగులు చేసి రాణించాడు. మిగిలిన వారు ఎవరూ ఉత్తమ ప్రదర్శన కనబరచలేదు. జోఫ్రా ఆర్చర్ 3, బ్రిజేష్ శర్మ, నాంద్రే బర్గర్ రెండేసి వికెట్ల చొప్పున తీసుకున్నారు.

పంజాబ్ కింగ్స్ ఆరు మ్యాచ్‌లకు గాను ఐదింట గెలిచి 11 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఇప్పటి వరకు 4 పాయింట్లతో బెంగళూరు, హైదరాబాద్, రాజస్థాన్ రెండు, మూడు, నాలుగో స్థానాల్లో ఉన్నాయి. లక్నోపై విజయం సాధించడంతో మొత్తం పది పాయింట్లు సాధించిన రాజస్థాన్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది.

## ఐసీసీలో కీలక పదవికి వాసీమ్ ఖాన్ రాజీనామా..

**పదవీకాలం ముగియకుండానే ఎందుకు..?**



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ సీఈవో వాసిమ్ ఖాన్ ఐసీసీ కీలక పదవి నుంచి వైదొలిగారు. ఐసీసీలో జనరల్ మేనేజర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. నాలుగేళ్లపాటు ఆ బాధ్యతలు నిర్వర్తించిన ఆయన తాజాగా ఆ పదవిని వీడారు. 2022లో జెఫ్ అల్లార్డైస్ నుంచి వాసీమ్ ఖాన్ బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు 2019 నుంచి మూడేళ్లపాటు ఆయన పీసీబీ సీఈవోగా పనిచేశారు. అయితే ఇప్పుడు ఐసీసీ జనరల్ మేనేజర్ పదవి నుంచి వైదొలిగినా.. జూన్ నెలాఖరులో ఖాన్ మరో పదవీ బాధ్యతలను తీసుకొనే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.

గత రెండేళ్లుగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. వివిధ కారణాలతో అత్యున్నత స్థాయిలో ఉండే వ్యక్తులు తమ పదవులను వీడుతున్నారు. అల్లార్డైస్‌తోపాటు యాంటీ కరప్షన్ యూనిట్‌కు చెందిన క్రిస్ టెట్లీ (ఈవెంట్స్ హెడ్), అలెక్స్ మార్షల్ తమ పదవులకు రాజీనామా చేశారు. వారి స్థానంలో గౌరవ్ సక్సేనా, ఆండ్రూ వచ్చి చేరారు. ఇప్పుడు వాసిమ్‌ఖాన్ కూడా తన పదవికి రాజీనామా చేశారు. పాక్ క్రికెట్ బోర్డులో కీలక బాధ్యతలు చేపట్టిన వాసీమ్ ఇంగ్లండ్‌లో జన్మించడం గమనార్హం. అక్కడే తన క్రికెట్ కెరీర్‌ను మొదలుపెట్టాడు.

వాసీం ఖాన్1995 నుంచి 2001 వరకు ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో, 1998 నుంచి 2002 వరకు లిస్ట్-ఎ మ్యాచ్‌ల్లో ఆడాడు. 1995లో వార్విక్‌షైర్ కౌంటీ టైటిల్ గెలుచుకున్న జట్టులో అతను సభ్యుడిగా ఉన్నారు. పాకిస్థాన్ మూలాలు ఉన్నప్పటికీ, అతను పాక్ జట్టు తరఫున ఒక్క మ్యాచూ ఆడలేదు. కానీ పీసీబీకి సీఈవోగా పనిచేయడం గమనార్హం. ఐసీసీ జనరల్ మేనేజర్‌గా గత నాలుగేళ్లుగా సేవలందిస్తున్న వాసిమ్ ఖాన్, తాజాగా తన పదవి నుంచి తప్పుకున్నారు.

## బౌన్సర్ హెల్మెట్‌కు తగిలి కిందపడ్డ బ్యాటర్..

**పిచ్ ప్రమాదకరంగా ఉందంటూ మ్యాచ్ రద్దు..**



**ట్రినిడాడ్:** వెస్టిండీస్ బౌలర్ వేసిన ఓ బౌన్సర్ హెల్మెట్‌కు తగలడంతో.. బ్యాటర్ కిందపడిపోయాడు. దీంతో ఏకంగా ఆ మ్యాచ్‌నే రద్దు చేశారు. ఈ ఘటన వెస్టిండీస్ దేశవాళీ చాంపియన్‌షిప్ క్రికెట్‌లో జరిగింది. సర్ వివయన్ రిచర్డ్స్ మైదానంలో ట్రినిడాడ్ అండ్ టొబాగో బౌలర్ జేడన్ సీల్స్ వేసిన బంతి అనూహ్యంగా బౌన్స్ అయి లీవార్డ్ ఐలాండ్స్ బ్యాటర్ జెరిమియా లూయిస్ హెల్మెట్‌కు తగిలింది. బంతి గట్టిగా తగలడంతో బ్యాటర్ కిందపడిపోయాడు. తలకు ఉన్న హెల్మెట్‌ను అతను తీసేశాడు. ఆ తర్వాత కాసేపటికి లేచిన బ్యాటర్ లూయిస్ కోపంలో హెల్మెట్‌ను తన్నాడు. పిచ్ నుంచి వెళ్లిపోయాడు. అయితే పిచ్ ప్రమాదకరంగా ఉందని అధికారులు మ్యాచ్‌ను అకస్మాత్తుగా నిలిపేశారు. అప్పటికే ట్రినిడాడ్ బౌలర్ జేడన్ సీల్స్ తన ఖాతాలో ఏడు వికెట్లు వేసుకున్నాడు. నిప్పులు చెరుగుతున్న సీల్స్ బౌలింగ్ ధాటికి బ్యాటర్ లూయిస్ నిలవలేకపోయాడు. ఆ సమయంలో లీవార్డ్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 140 రన్స్ చేసింది. బ్యాటర్ లూయిస్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లారు. కాంకషన్ చెకింగ్ చేశారు. అతను నిలకడగా ఉన్నట్లు తేల్చారు. పిచ్ పరిస్థితి ప్రమాదకరంగా ఉన్న నేపథ్యంలో మ్యాచ్‌ను రద్దు చేసినట్లు వెస్టిండీస్ బోర్డు ప్రకటన చేసింది. వెస్టిండీస్ చాంపియన్‌షిప్‌లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌ను డ్రాగా ప్రకటించారు.

## నా ప్లాన్ అదే.. సెంచరీ సీక్రెట్ చెప్పిన అభిషేక్ శర్మ

**ఢిల్లీ క్యాపిటల్స్‌పై 135 పరుగులతో అజేయంగా నిలిచిన అభిషేక్ శర్మ**

**సన్‌రైజర్స్‌ను పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేర్చిన భారీ విజయం**

**సరైన మ్యాచ్‌అప్‌ల కోసం ఓపికగా ఎదురుచూడటమే తన వ్యూహమన్న స్టార్ బ్యాటర్**

**రెండో స్ట్రాటజిక్ టైమ్‌అవుట్ వరకు క్రీజులో ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడి**

**పవర్‌ప్లేలో స్పిన్నర్లపై ఆధిపత్యం చెలాయించడమే తన ప్రణాళిక అని స్పష్టీకరణ**



**న్యూఢిల్లీ:** ఢిల్లీ క్యాపిటల్స్‌పై 135 పరుగులతో అజేయంగా నిలిచి సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) విజయంలో కీలక పాత్ర పోషించిన యువ ఓపెనర్ అభిషేక్ శర్మ, తన విధ్వంసకర ఇన్నింగ్స్ వెనుక ఉన్న ప్రణాళికను వెల్లడించాడు. ఇది కేవలం బాదుడు మాత్రమే కాదని... ఓపిక, గేమ్ అవగాహన, సరైన మ్యాచ్‌అప్‌లను లక్ష్యంగా చేసుకుని ఆడిన వ్యూహాత్మక ఇన్నింగ్స్ అని స్పష్టం చేశాడు.

అభిషేక్ శర్మ అద్భుత శతకం సాయంతో తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ 2 వికెట్ల నష్టానికి 242 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బౌలింగ్‌లోనూ అద్భుతంగా రాణించి, వరుసగా మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది.


ఈ మ్యాచ్ అనంతరం అభిషేక్ శర్మ మాట్లాడుతూ... "ఈ ఇన్నింగ్స్ కోసం చాలా కాలంగా సన్నద్ధమవుతున్నాను. టాప్-3 బ్యాటర్లలో ఒకరు చివరి వరకు క్రీజులో ఉండాలనేది మా ప్రణాళిక. ముఖ్యంగా నేను రెండో స్ట్రాటజిక్ టైమ్‌అవుట్ వరకు ఆడాలని మా బ్యాటింగ్ కోచ్ ఫ్రాంకీతో చర్చించాను. చాలాకాలంగా అది సాధ్యం కాలేదు. కానీ, ఈసారి ఎలాగైనా సాధించాలని అనుకున్నా" అని వివరించాడు.

గేమ్ ప్లాన్‌ను మరింత వివరిస్తూ... "పిచ్‌పై ప్రతీ బంతిని బలంగా బాదడం కష్టమని నాకు అర్థమైంది. అందుకే సరైన మ్యాచ్‌అప్‌ల కోసం ఓపికగా ఎదురుచూశాను. మొదటి స్ట్రాటజిక్ టైమ్‌అవుట్ సమయంలో కోచ్ వచ్చినప్పుడు కూడా ఇదే ప్రణాళికను కొనసాగించాలని నిర్ణయించుకున్నాం. నా వ్యూహం ఫలించింది" అని తెలిపాడు. ముఖ్యంగా పవర్‌ప్లేలో స్పిన్నర్లను ఎదుర్కోవడంపై తన వ్యూహాన్ని స్పష్టం చేశాడు. "పవర్‌ప్లేలో స్పిన్నర్లు బౌలింగ్‌కు వస్తే, వారిపై ఆధిపత్యం చెలాయించి ఒత్తిడి పెంచడమే నా ప్లాన్. అది బంతి స్పిన్ అయినా, ఆగినా నా ప్రణాళిక మారదు" అని అన్నాడు.

భాగస్వామ్యాల గురించి మాట్లాడుతూ... "నాతో పాటు ఎవరు బ్యాటింగ్ చేస్తున్నా, ఓవర్ తొలి రెండు, మూడు బంతుల్లో బౌండరీ వస్తే ఆ ఓవర్‌ను భారీగా మలచడానికి ప్రయత్నిస్తాం. ఇది ప్రత్యర్థి బౌలర్‌పై ఒత్తిడిని పెంచుతుంది" అని తన ఆలోచనా విధానాన్ని పంచుకున్నాడు.

# నీకెంత.. నాకెంత?

## ఆకట్టుకుంటున్న 'ఎంఆర్‌పీ' టీజర్!




**టాకీస్:** టాలీవుడ్ నటులు నరేశ్ అగస్త్య, వెన్నెల కిశోర్ ప్రధాన పాత్రల్లో శ్రవణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఎంఆర్‌పీ'. 'నీకెంత, నాకెంత' అనే ఆసక్తికరమైన ఉపశీర్షికతో ఈ సినిమా రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 'మన కల కోసం మనం పనిచేయకపోతే.. వేరే వాళ్ల కలల కోసం మనం పనిచేయాల్సి ఉంటుంది' అనే డైలాగుతో ప్రారంభమైన ఈ టీజర్ సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి, బిగ్ బాస్ ఫేమ్ డోనాల్ బిష్ట్ టాలీవుడ్‌లోకి కథానాయికగా అడుగుపెడుతున్నారు.

ఈ టీజర్‌ను గమనిస్తే, మధ్యతరగతి యువత కలలు, నేటి సమాజంలో ఆర్థిక సంబంధాల చుట్టూ సాగే ఒక విభిన్నమైన కాన్సెప్ట్ ఓరియెంటెడ్ కథాంశంతో ఈ సినిమా రూపుదిద్దుకున్నట్లు తెలుస్తుంది. గతంలో 'మత్తు వదలరాస గుర్రం పాపి రెడ్డి వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నరేశ్ అగస్త్య మరో ఆసక్తికర పాత్రలో కనిపిస్తుండగా, వెన్నెల కిశోర్ తనదైన శైలిలో వినోదాన్ని పంచేందుకు సిద్ధమయ్యారు. ఎం.ఎస్.ఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతున్న ఈ చిత్రం కామెడీ మరియు యాక్షన్ ఎలిమెంట్స్‌తో కూడిన పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.



# పెద్ది మూవీలో శృతి స్పెషల్ డ్యాన్స్

**టాకీస్:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'కి సంబంధించిన తాజా అప్‌డేట్ టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం ప్రముఖ హీరోయిన్ శృతి హాసన్‌ని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేర్లు వినిపించినా? చివరకు ఈ అవకాశాన్ని శృతి హాసన్ దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ స్పెషల్ సాంగ్ షూటింగ్ త్వరలోనే ప్రారంభమై, తక్కువ సమయంలో పూర్తయ్యేలా చిత్ర యూనిట్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమాకు హైలైట్‌గా నిలిచే ఈ పాటలో శృతి హాసన్ గ్లామర్, స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక శృతి హాసన్‌కు స్పెషల్ సాంగ్స్ కొత్తేమీ కాదు. గతంలోనే రామ్ చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో 'పింపుల్ డింపుల్' పాటలో సందడి చేసిన విషయం తెలిసిందే. అలాగే మహేశ్ బాబు నటించిన 'ఆగడు' సినిమాలో కూడా ఆమె ప్రత్యేక గీతంలో మెరిసి ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'పెద్ది'లో మరోసారి స్పెషల్ సాంగ్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పటికే ఈ సినిమా పై భారీ అంచనాలు ఉండగా? శృతి హాసన్ ఎంట్రీతో మరింత హైప్ పెరిగే అవకాశముంది.ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 'పెద్ది' సినిమా నుంచి త్వరలోనే ఈ స్పెషల్ సాంగ్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఈ పాట ఎలా ఉండబోతుందో? శృతి హాసన్ ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఉప్పెన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె తెలుగులో చేస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఇది ఒకటిగా నిలుస్తోంది.



# సల్మాన్, వంశీపైడిపల్లి మూవీకి క్లాప్




**టాకీస్:** బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఎస్‌వి63 ముంబైలో ఘనంగా ప్రారంభమైంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక వీడియోను చిత్ర యూనిట్ విడుదల చేసింది. దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇది సల్మాన్ ఖాన్ కెరీర్‌లోనే ఒక ప్రత్యేకమైన యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌గా ఉండబోతోందని సమాచారం. ఇక మొదటిసారి సల్మాన్ ఖాన్‌ను వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇందులో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది.

# చిరుతో బాబీ సినిమా నెగెటివ్ రోల్‌లో డింపుల్ హయతి



**టాకీస్:** టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో మ్యాజిక్ చేసిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి మళ్ళీ చేతులు కలిపారు. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులను ముగించుకుని షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఇక ఈ సినిమాలో చిరు సరసన ప్రియమణి హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి తాజాగా వినిపిస్తున్న ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.

ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు సమాచారం. సాధారణంగా డింపుల్ హయాతి అంటే గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్. కానీ బాబీ ఈ సినిమాలో ఆమెను సరికొత్తగా చూపించ బోతున్నారట. ఇందులో ఆమె హీరోయిన్ కాదు అని, నెగిటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుందని తెలుస్తోంది. మెగాస్టార్ వంటి దిగ్గజ నటుడికి ఎదురు నిలిచే పాత్ర కావడంతో డింపుల్ రోల్ చాలా ఇంటెన్సివ్‌గా ఉండబోతోందట. ఈ డిఫరెంట్ కాస్టింగ్ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని ఫిలిం నగర్ వర్గాలు భావిస్తున్నాయి. కమెగాస్టార్ ఒక సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారని, బాబీ ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారని టాక్.



# సిటాడెల్-2 సీజన్‌లో ప్రియాంక చోప్రా



**టాకీస్:** గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, హాలీవుడ్ నటుడు రిచర్డ్ మాడెన్ ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ స్పై థ్రిల్లర్ సిరీస్ 'సిటాడెల్' రెండో సీజన్‌కు సంబంధించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ అధికారిక ట్రైలర్‌ను విడుదల చేస్తూ.. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న స్ట్రీమింగ్ తేదీని ప్రకటించింది. ఈ సిరీస్‌ను మే 6 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది. ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషల్లో ఈ సిరీస్ అందుబాటులోకి రాబోతోంది.

ఈ రెండో సీజన్ ట్రైలర్ గమనిస్తే.. ఫస్ట్ పార్ట్ కంటే ఇందులో మరింత యాక్షన్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. నాడియా సిన్ (ప్రియాంక), మేసన్ కేన్ (రిచర్డ్) మరియు బెర్నార్డ్ ఓర్లిక్ (స్టాన్లీ టుచి) తమ గతాన్ని గుర్తుకు తెచ్చుకుంటూనే, సిటాడెల్ సంస్థను నాశనం చేసిన క్రూరమైన 'మాంటికోర్' నెట్‌వర్క్ నుంచి ప్రపంచాన్ని రక్షించే భారీ మిషన్‌లో తలపడబోతున్నారు. హాలీవుడ్ ప్రముఖులు జాక్ రేనర్, మ్యాట్ బెర్రీ వంటి వారు కొత్తగా ఈ సీజన్‌లో భాగం కాగా, రూసో బ్రదర్స్ నిర్మాణ విలువలు ఈ సిరీస్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాయి. ప్రస్తుతం రాజమౌళి ? మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న 'వారణాసి' సినిమా షూటింగ్‌లో ప్రియాంక చోప్రా బిజీగా ఉన్నప్పటికీ, ఆమె తన గ్లోబల్ ప్రాజెక్ట్ 'సిటాడెల్'తో అంతర్జాతీయ స్థాయిలో మరోసారి తన సత్తా చాటడానికి సిద్ధమైంది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341